News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in


సంపుటి : 02 | సంచిక :189 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## భగ్గుమన్న పశ్చిమాసియా

- దక్షిణ లెబనాన్‌పై యుద్ధ విమానాలతో విరుచుకుపడిన ఇజ్రాయెల్
- ప్రతిగా రాకెట్ల వర్షం కురిపించిన హెజ్‌బొల్లా
- దాడిలో పాల్గొన్న 100 విమానాలు
- 320 రాకెట్లు, డ్రోన్ల ప్రయోగం
- నౌకాదళాధికారి మృతి, ఇద్దరికి గాయాలు
- ముగ్గురు హెజ్‌బొల్లా ఫైటర్ల మృతి
- ఇజ్రాయెల్‌కు పలు విమాన సర్వీసుల రద్దు
- బెన్ గురియన్ విమానాశ్రయం మూసివేత
- అదనపు బలగాలు మోహరిస్తున్న అమెరికా
- క్షణక్షణం.. భయంభయం..

వివరాలు 2లో..





# ఎంతటి వారైనా వదలం

- చెరువులను ఆక్రమించినవారి భరతం పడతాం
- ప్రభుత్వంలో భాగస్వాములై ఉన్నా పట్టించుకోం
- సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- భగవద్గీతే స్ఫూర్తి అని వెల్లడి
- హరేకృష్ణ హెరిటేజ్ టవర్ గర్భగృహంలో నిర్మించే ఆలయాలకు అనంత శేష స్థాపన

చెరువుల్లో విలాసవంతమైన ఫాంహౌస్‌లు నిర్మించుకున్నవారిలో సమాజాన్ని, ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగలిగే స్థానాల్లో చాలామంది ఉన్నారని.. ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములై ఉండవచ్చని.. అయినా పట్టించుకోకుండా ఆక్రమణదారుల భరతం పడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇది రాజకీయాల కోసమో.. రాజకీయ నాయకులను దృష్టిలో ఉంచుకునో చేపడుతున్న కార్యక్రమం కాదని స్పష్టం చేశారు. సరస్సులు, నదులు, చెరువులు భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందించే సంపద అని.. వాటిని విధ్వంసం చేస్తే మనపై ప్రకృతి కక్ష కడుతుందని చెప్పారు. ప్రకృతి ప్రకోపిస్తే పరిణామాలు ఎలా ఉంటాయో చెన్నై, ఉత్తరాఖండ్, వయనాడ్‌లలో చూశామని గుర్తుచేశారు. హైదరాబాద్ కోకాపేటలో హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 430 అడుగుల హరేకృష్ణ హెరిటేజ్ టవర్ గర్భగృహంలో నిర్మించనున్న రాధాకృష్ణ ప్రధాన ఆలయం, శ్రీసీతారామ, గౌర నీతాయ్, శ్రీనివాస గోవింద ఆలయాలకు అనంత శేష స్థాపనను ముఖ్యమంత్రి నిర్వహించారు. హోమం, పూర్ణాహుతిలో పాల్గొన్నారు. హెరిటేజ్ టవర్ శిలాఫలకం, త్రీడీ నమూనాను ఆవిష్కరించారు. టవర్ నిర్మాణానికి ఆర్థికసాయం అందించిన దాతలను సన్మానించారు. గోదా కల్యాణంలో పాల్గొని.. శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సీఎం మాట్లాడారు.

వివరాలు 2లో..

**నగరానికి చెరువులే ఆకర్షణ..**

"హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సుందరమైన

## 166 నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్

18 చోట్ల చెరువులు, పార్కు స్థలాల్లోని ఆక్రమణలు నేలమట్టం

వాటి విస్తీర్ణం 43.94 ఎకరాలు

అక్రమ నిర్మాణాలు చేపట్టినవారిలో ఎంఐఎం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, పలు పార్టీల నాయకులు, ప్రముఖులు

చర్యలపై సర్కారుకు నివేదిక



రాజధానిలో చెరువులు, పార్కు స్థలాలు ఆక్రమించి 18 చోట్ల చేపట్టిన 166 నిర్మాణాలను కూల్చివేసినట్లు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) ప్రభుత్వానికి నివేదించింది. ఈ మేరకు చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం(ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్‌లో నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సర్కారుకు నివేదిక సమర్పించింది.
సినీ నటుడు

వివరాలు 2లో..

## రేపటి నుంచి సర్వే

**రుణమాఫీ కాని రైతుల వివరాల నమోదుకు యాప్, మార్గదర్శకాలు జారీ**

అర్హులై ఉండి రేషన్‌కార్డు లేక, ఇతర కారణాల వల్ల రుణమాఫీ వర్తించని రైతుల వివరాల నమోదుకు 'రైతుభరోసా పంట రుణమాఫీ యాప్'ను రాష్ట్ర వ్యవసాయశాఖ రూపొందించింది. దీన్ని ఆదివారం

వివరాలు 2లో..

Rythu Bharosa (V6.0)

## టీ-టీడీపీ కమిటీలన్నీ రద్దు..

**సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో ఘన విజయం సాధించి అధికారం దక్కించుకున్న టీడీపీ చీఫ్ చంద్రబాబు.. తెలంగాణలోనూ తెలుగు దేశం పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. గ్రౌండ్ లెవల్లో మళ్లీ టీడీపీని



వివరాలు 2లో..

## మిస్ ఇండియా పోటీదారుల జాబితా చూశాను... దళితులు ఒక్కరూ లేరు



- రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- క్రీడలు, బాలీవుడ్, మీడియాలో దళిత, గిరిజన, ఓబీసీలకు చోటు లేదని వెల్లడి
- రాహుల్ వ్యాఖ్యలను పిల్లవాడి మాటలుగా కొట్టిపారేసిన కేంద్రమంత్రి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటిదాకా జరిగిన మిస్ ఇండియా పోటీల జాబితా చూశానని... పోటీదారుల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీ వర్గాలకు చెందిన వారు ఒక్కరు కూడా

వివరాలు 2లో..

## హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు

- రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయన్న రఘునందన్ రావు
- డెంగీ, మలేరియా కేసులు పెరిగిపోతున్నాయని ఆందోళన
- ప్రజలు చనిపోతుంటే కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో ఏం పని అంటూ ఆగ్రహం




రాష్ట్రంలో అనేక సమస్యలు ఉంటే, హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో జరుగుతున్న హైడ్రా మాను అందరూ చూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ప్రజాసమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఓవైపు డెంగీ, మలేరియా కేసులు పెరిగిపోతున్నాయని, కానీ, కాంగ్రెస్ నేతలు ప్రజలను

వివరాలు 2లో..


## నాగార్జున తుమ్మిడి చెరువును ఆక్రమించారు

- మొన్న ఎన్-కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత
- నిన్న ఎన్-కన్వెన్షన్ కూల్చివేత ప్రాంతాన్ని పరిశీలించిన నారాయణ
- ఎన్-కన్వెన్షన్ ద్వారా రోజుకు రూ.1 లక్ష ఆదాయం వస్తుందని వెల్లడి



హైదరాబా దులో సినీ నటుడు అక్కినేని నాగార్జున కు చెందిన ఎన్-కన్వెన్షన్ సెంటర్ ను నిన్న హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. నారాయణ హైదరాబాదులో ఎన్-కన్వెన్షన్ సెంటర్ ను నేలమట్టం చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగార్జున తుమ్మిడి చెరువును

వివరాలు 2లో..



## రూ.175 కోట్లు కాజేశారు...

**హైదరాబాద్ లో భారీ సైబర్ చౌర్యం!**

- షంషీర్ గంజ్ ఎస్ బీఐ బ్రాంచిని లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- 6 నకిలీ అకౌంట్ల ద్వారా భారీ ఎత్తున లావాదేవీలు
- 2 నెలల కాలంలో రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు
- క్రిప్టో కరెన్సీ, హవాలా మార్గాల్లో డబ్బు విదేశాలకు తరలింపు
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

సైబర్ కేటుగాళ్లు హైదరాబాద్ లోని ఓ ఎస్ బీఐ బ్రాంచిని లక్ష్యంగా చేసుకుని పంజా విసిరారు. ఏకంగా రూ.175 కోట్లు కాజేశారు. హైదరాబాద్ లోని షంషీర్ గంజ్ ఎస్ బీఐ బ్రాంచిలో రూ.175 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్టు సైబర్ క్రైమ్ బ్యూరో గుర్తించింది. సైబర్ నేరగాళ్లు 6 నకిలీ అకౌంట్ల ద్వారా ఈ లావాదేవీలు నిర్వహించారు.

వివరాలు 2లో..

## పార్టీ మారడం లేదనే పల్లాను టార్గెట్ చేశారు

- పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు
- అనురాగ్ వర్సిటీ భవనాలు అక్రమ నిర్మాణాలంటూ ఫిర్యాదు
- వర్సిటీకి చైర్మన్ గా ఉన్న పల్లా
- పల్లాను ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్న హరీశ్ రావు
- హైడ్రాను రాజకీయ కక్ష సాధింపులకు వాడుకుంటున్నారని ఆగ్రహం

మేడ్చల్ మల్కాజిగిరిలోని అనురాగ్ యూనివర్సిటీ భవనాలు అక్రమ నిర్మాణాలు అంటూ తెలంగాణ ఇరిగేషన్ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దాంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, వర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని మండిపడ్డారు. రాజకీయంగా ఎదుర్కోలేకే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై ఈ విధంగా దాడులు చేస్తున్నారని, హైడ్రా పేరుతో కూల్చివేతలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హైడ్రాను రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వాడుకుంటున్నారని హరీశ్ రావు

వివరాలు 2లో..



# భగ్గుమన్న పశ్చిమాసియా

జెరూసలెం: పశ్చిమాసియా మరోసారి భగ్గుమంది. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య భీకర దాడులు జరిగాయి. ఆదివారం తెల్లవారుజామున దక్షిణ లెబనాన్‌పై యుద్ధ విమానాలతో ఇజ్రాయెల్ విరుచుకుపడగా.. ప్రతిగా హెజ్‌బొల్లా వందల రాకెట్లు, డ్రోన్లను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. ఈ పరిణామంతో అమెరికా అప్రమత్తమైంది. యుద్ధ నౌకలను ఇజ్రాయెల్ సమీపానికి పంపింది. దాడులతో ఇరాన్‌తోపాటు మిలిటెంట్ గ్రూపులు అప్రమత్తమయ్యాయి. ఒకవైపు గాజాలో కాల్పుల విరమణకు ఈజిప్టు తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం. కొన్ని నెలలుగా స్వల్ప స్థాయి కవ్వింపులకే పరిమితమైన ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాలు ఇప్పుడు భారీ స్థాయిలో దాడులకు దిగడంతో.. పశ్చిమాసియాలో పూర్తిస్థాయి యుద్ధానికి ఈ దాడులు ఆజ్యం పోస్తాయని తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా సంయమనం పాటించాలని ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి.

ఆదివారం ఉదయానికి రెండు వైపుల నుంచి దాడులు ఆగిపోయాయి. కేవలం సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామని ఇరు వర్గాలు ప్రకటించాయి.

లెబనాన్‌పై చేసిన దాడుల్లో 100 యుద్ధ విమానాలు పాల్గొన్నాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా రాకెట్ ప్రయోగ స్థావరాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దేశ భద్రత దృష్ట్యా ఈ ముందస్తు దాడులు జరిపినట్లు వివరించింది. ఉత్తర, మధ్య ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై హెజ్‌బొల్లా దాడులు చేసిందని, స్వల్ప నష్టమే జరిగిందని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి నాదవ్ శోషానీ తెలిపారు.

ఉత్తర ఇజ్రాయెల్‌పై దాడులతో ఆ ప్రాంతంలోని బెన్ గురియన్ విమానాశ్రయాన్ని గంటపాటు అధికారులు మూసివేశారు. దాడుల నేపథ్యంలో టెల్ అవీవ్‌కు పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి.

యుద్ధ విస్తరణపై ఈజిప్టు హెచ్చరికలు జారీ చేసింది. లెబనాన్‌లో సుస్థిరతకు పిలుపునిచ్చింది.

పరిస్థితిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమీక్షించారు. అమెరికా చేపట్టాల్సిన తదుపరి చర్చలపై ఉన్నతాధికారులతో చర్చించారు.

ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు ఫైటర్లు మృతి చెందారని లెబనాన్ ఆరోగ్యశాఖ వెల్లడించింది.

**సైనిక బోట్లపై దాడి**

నహరియా అనే నౌకపై హెజ్‌బొల్లా దాడులు చేసింది. ఉత్తర ప్రాంతంలో హెజ్‌బొల్లా జరిపిన ఈ దాడిలో ఒక నౌకాదళ అధికారి మరణించారని, ఇద్దరు గాయపడ్డారని ఇజ్రాయెల్ వెల్లడించింది. తమ సైనిక స్థావరాలేవీ దెబ్బతినలేదని స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ బోట్లపై దాడులు చేసిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

**హెజ్‌బొల్లా దాడుల సమాచారంతోనే..**

హెజ్‌బొల్లా తమ దేశంపై భారీగా రాకెట్లను, డ్రోన్లను, క్షిపణులను ప్రయోగించనుందని సమాచారం అందాకే వైమానిక దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా ప్రయోగించిన వందలకొద్దీ రాకెట్లను అడ్డుకున్నామని, ప్రజలు అధికారుల ఆదేశాలను పాటించాలని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. తమకు నష్టం కలగజేసే వారికి తప్పకుండా నష్టం చేస్తామని స్పష్టం చేశారు. ఇది ముగింపు కాదని తేల్చి చెప్పారు.

లెబనాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లో హెలికాప్టర్ల ద్వారా పహారా

**షకుర్‌ను హతమార్చినందుకు నిరసనగానే..**

తమ సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన ఫవాద్ షకుర్‌ను గత నెలలో ఇజ్రాయెల్ హతమార్చినందుకు నిరసనగానే తాము దాడులకు దిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. మొత్తం 320 కత్యూషా రాకెట్లతోపాటు డ్రోన్లను ప్రయోగించామని తెలిపింది. గాజాలో కాల్పుల విరమణ ప్రకటిస్తే దాడులను ఆపుతామని ఆ సంస్థ స్పష్టం చేసింది. దాడుల నేపథ్యంలో లెబనాన్ క్యాబినెట్ అత్యవసరంగా సమావేశమైంది. దీనికి తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాటీ అధ్యక్షత వహించారు. తొలుత ఇజ్రాయెల్‌ను ఆపేలా ప్రయత్నించాలని నిర్ణయించారు. ఐరాస 1701వ తీర్మానాన్ని అమలు చేయాలని తీర్మానించారు. దీని ప్రకారం నిస్సైనికీకరణ మండలాన్ని ఉత్తర ఇజ్రాయెల్, లెబనాన్‌లోని లితానీ నది ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. హెజ్‌బొల్లా దాడులను హమాస్ ప్రశంసించింది. ఇజ్రాయెల్ దాడులకు దీటుగా సమాధానమిచ్చిందని అభిప్రాయపడింది.

**ఇజ్రాయెల్‌లో 48 గంటలపాటు ఎమర్జెన్సీ**

ఇజ్రాయెల్ సైనిక స్థావరాలుసహా గగనతల రక్షణ వ్యవస్థ ఐరన్ డోమ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు హెజ్‌బొల్లా తెలిపింది. దేశంలో 48 గంటలపాటు ఎమర్జెన్సీని విధించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ ప్రకటించారు.

**సైనిక స్థావరంపై దాడి చేశాం: నస్రల్లా**

టెల్ అవీవ్ సమీపంలోని సైనిక స్థావరంపై దాడి చేశామని హెజ్‌బొల్లా నేత నస్రల్లా తెలిపాడు. బెకా ప్రాంతం నుంచి తొలిసారిగా ఇజ్రాయెల్‌పైకి రాకెట్లను ప్రయోగించామని చెప్పాడు.

# ఎంతటి వారైనా వదలం

- మొదటి పేజి తరువాయి

నగరానికి చెరువులే ఆకర్షణ. వాటిని కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఎవరేమనుకున్నా.. ఎవరు ఏ ఒత్తిడి చేసినా వాటిని పక్కనపెట్టి ప్రభుత్వం ఆక్రమణదారుల భరతం పడుతుంది. 1908లో వచ్చిన వరదలు నగరాన్ని ముంచెత్తి వేల మందిని బలిగొన్నాయి. నాడు నిజాం ఆర్కిటెక్ట్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆ వరదలను నియంత్రించేందుకు నియమించారు. ఈ ప్రాంత నైసర్గిక స్వరూపాన్ని అర్థం చేసుకుని వికారాబాద్ నుంచి వచ్చే వరదలు నగరాన్ని ముంచెత్తకుండా మూసీ, ఈసీ నదులపై హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నిర్మించారు. వరదల నుంచి కాపాడడమే కాకుండా తాగునీటి జలాశయాలుగా మార్చారు. ఈ ప్రాంతంలోని చెరువులన్నీ గొలుసుకట్టుగా నిర్మించి నగరం హెరిటేజ్ సిటీనే కాదు.. లేక్ సిటీ అని నిరూపించారు.మన దినచర్యలో కొన్ని తప్పులు జరిగిపోతుంటాయి. ఆ ఖాతాను, బ్యాలెన్స్ షీట్‌ను సవరించుకోవడానికి కొన్ని మంచి పనులు చేయాలని నేను ప్రగాఢంగా విశ్వసిస్తా. అందులో భాగంగా చెరువులను చెరబట్టినవారిని వదలకుండా ఉక్కుపాదంతో అణచివేస్తున్నాం. దీనికి స్ఫూర్తి భగవద్గీత. కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో అర్జునుడు ఆయుధాలను కింద పడేస్తే.. అధర్మం ఓడాలంటే యుద్ధం చేయాల్సిందేనని పార్థునికి యుద్ధనీతి బోధించాడు శ్రీకృష్ణ భగవానుడు. ఇవ్వాళ ఆ కృష్ణుని బోధనలను అనుసరించే చెరువులను కాపాడే కార్యక్రమాన్ని తీసుకుంటున్నా.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యం**

మా ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు, ఆర్థికంగా వెనుకబడిన వారు ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల విద్యార్థులకు, ఉస్మానియా, గాంధీ, క్యాన్సర్ ఆసుపత్రులు, నిమ్స్‌కు వచ్చేవారికి నాణ్యతతో కూడిన ఆహారం అందించేందుకు సహకారం అందించాలి. హరేకృష్ణ మూవ్‌మెంట్ చేపట్టే ప్రతి కార్యక్రమానికీ ప్రభుత్వ మద్దతు ఉంటుంది. సర్కారు పథకాలకు మీ సహకారం ఆశిస్తున్నాం. హరేకృష్ణ హెరిటేజ్ టవర్ పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరవుతాను" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**అక్షయ పాత్ర సేవలు స్ఫూర్తిదాయకం: శ్రీధర్‌బాబు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలోని అక్షయపాత్ర ఫౌండేషన్ దేశవ్యాప్తంగా 22 లక్షల మంది పేద విద్యార్థులకు భోజనం అందించడం అభినందనీయమన్నారు. నగరాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా తీర్చిదిద్దాలనే సీఎం ఆలోచన సాకారానికి హరేకృష్ణ చేపడుతున్న కార్యక్రమాలు, హెరిటేజ్ టవర్‌లతో బీజం పడిందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ భోజనం అందించి.. పేద విద్యార్థుల కడుపు నింపాలని కోరారు. పేదలకు రాయితీపై అన్నం పెట్టాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని, అక్షయపాత్ర ముందుకొస్తే లక్షల మంది చిన్నారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. నేడు యువత ఆలయాలకు వెళ్లడంలేదని, తల్లిదండ్రులు కూడా తమ రోజువారి విధుల్లో పడి ఆ విషయాన్ని పట్టించుకోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు నైతిక, ఆధ్యాత్మిక విలువలు బోధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని చెరువుల రక్షణకు సీఎం దృఢసంకల్పంతో ముందుకు సాగుతున్నారని, ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రంగారెడ్డి జడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, హరేకృష్ణ మూవ్‌మెంట్ నగర అధ్యక్షుడు సత్య గౌర చంద్ర దాస, ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 166 నిర్మాణాలపై హైడ్రా బుల్డోజర్

- మొదటి పేజి తరువాయి

అక్కినేని నాగార్జున, ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు సోదరుడు పల్లం ఆనంద్, మంథని నియోజకవర్గంలో భాజపా తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్‌రెడ్డి, చింతల్ భారాస నేత రత్నాకరం సాయిరాజు, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావు, ప్రోకబడ్డీ జట్టు యజమాని శ్రీనివాస్ భార్య అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసినట్లు తెలిపింది. చెరువులు, నాలాలు, పార్కులను ఆక్రమించి 43.94 ఎకరాల్లో కట్టిన నిర్మాణాలను కూల్చివేసినట్లు పేర్కొంది. బంజారాహిల్స్ లోటస్ పాండ్ మొదలు, మన్సూరాబాద్, బీఆర్‌కేనగర్, గాజులరామారం, అమీర్‌పేట, మాదాపూర్, గండిపేటలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు వెల్లడించింది. ఆక్రమణలకు మద్దతిస్తున్న వారిపైనా చర్యలకు ఉపక్రమించినట్లు తెలిపింది. నందగిరిహిల్స్ పార్క్ ప్రహరీ కూల్చివేసి ఆక్రమణలకు పాల్పడిన స్థానికులకు మద్దతుగా నిలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేసు పెట్టినట్లు పేర్కొంది.

**కూల్చివేతలు చేపట్టిన వాటిలో కొన్ని**

జులై14.. ఫిల్మ్‌నగర్ బీజేఆర్‌నగర్‌లో 5 ఎకరాల విస్తీర్ణంలో నాలా ఆక్రమించి స్లాబ్ వేయడంతో తొలగించారు.

ఆగస్టు 8.. గాజులరామారం చింతల్ చెరువులో 3.5 ఎకరాలను భారాస స్థానిక నేత రత్నాకరం సాయిరాజు ఆక్రమించి 54 రేకుల నిర్మాణాలు చేపట్టారు. వీటిని నేలమట్టం చేశారు.

ఆగస్టు 9.. జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌లో 0.18 ఎకరాల్లో వేసిన 16 షెడ్లను తొలగించారు. ఆక్రమణదారులకు ఎమ్మెల్యే దానం వత్తాసు పలికారని హైడ్రా నివేదికలో పేర్కొంది.

ఆగస్టు 10.. రాజేంద్రనగర్ బమ్రుద్దీన్‌దౌలా చెరువులో 12 ఎకరాల విస్తీర్ణంలోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బహదూర్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ ఆక్రమించి జీ+5 అంతస్తులు కట్టారు. ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ జీ+2 అంతస్తుల భవనం కట్టారు. వీరిద్దరి నిర్మాణాలతోపాటు మరో భవనాన్ని నేలమట్టం చేసింది. ప్రహరీ చుట్టూ ఆక్రమణలను తొలగించింది. ఇక్కడ ఒక్కచోటే 45 నిర్మాణాలను తొలగించారు. అడ్డుకోబోయిన ఎమ్మెల్యేను అరెస్టు చేశారు.

ఆగస్టు 14.. ప్రగతినగర్ ఎర్రకుంట చెరువులో 0.29 ఎకరాలు ఆక్రమించి కట్టిన మూడు 5 అంతస్తుల భవనాలను కూల్చేశారు.

ఆగస్టు 18.. ఖానాపూర్‌లో 8.75 ఎకరాల మేర గండిపేట చెరువును కబ్జా చేసిన చేపట్టిన 14 నిర్మాణాలను నేలమట్టం చేశారు. చిలుకూరులో ఉస్మాన్‌సాగర్‌లో 6.5 ఎకరాల్లో కట్టిన 10 నిర్మాణాలు కూల్చివేశారు. గండిపేట చెరువును ఆక్రమించి కాంగ్రెస్ నాయకుడు పల్లంరాజు సోదరుడు పల్లం ఆనంద్(ఓఆర్‌వో స్పోర్ట్స్), కావేరీ సీడ్స్ యజమాని జి.వి.భాస్కరరావు, మంథని నుంచి భాజపా తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్‌రెడ్డి, ప్రోకబడ్డీ జట్టు యజమాని శ్రీనివాస్ భార్య అనుపమ నిర్మాణాలు చేపట్టారు. వీటిని బుల్డోజర్‌తో నేలమట్టం చేశారు.

ఆగస్టు 24.. మాదాపూర్ తమ్మిడికుంటలో 4.9 ఎకరాలు ఆక్రమించి సినీనటుడు నాగార్జున నిర్మించిన ఎన్-కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా కూల్చివేసింది.

**ఫిర్యాదుల వెల్లువ**

హైడ్రా రంగంలోకి దిగినప్పటి నుంచి నగరవ్యాప్తంగా చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రజాప్రతినిధుల అక్రమ నిర్మాణాలకు సంబంధించి డ్రోన్ చిత్రాలను 'ఎక్స్'లో పోస్ట్ చేసి వాటిని సైతం కూల్చాలని హైడ్రాను కోరుతున్నారు. ఇందులో అన్ని రాజకీయ పార్టీ నేతల నివాసాలున్నాయి.

# రేపటి నుంచి సర్వే

- మొదటి పేజి తరువాయి

అన్ని జిల్లాల వ్యవసాయాధికారులు, డివిజన్, మండల అధికారులు, విస్తరణాధికారులకు పంపించింది. వారు రుణమాఫీ వర్తించని వారి ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి సమాచారం తెలుసుకొని యాప్‌లో నమోదు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. నమోదు అనంతరం రైతుల నుంచి ధ్రువీకరణపత్రం తీసుకోవాలని, స్థానిక పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని సూచించింది. ముందుగా ప్రయోగాత్మకంగా కొందరి రైతుల వివరాలను నమోదు చేసి పరీక్షించాలని ఆదేశించింది. మంగళవారం నుంచి సర్వే ద్వారా యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుంది. మరోవైపు రూ.2 లక్షలు దాటిన వారికి అదనపు మొత్తాలను వసూలు చేసేందుకు బ్యాంకులకు వ్యవసాయశాఖ అనుమతించింది.

నమోదు ఇలా..: రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినా తమకు వర్తించలేదని రైతులు వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి ఖాతాలను తనిఖీ చేసినప్పుడు రేషన్‌కార్డు లేదని, చాలా మందికి కుటుంబ నిర్ధారణ కావాల్సి ఉందనే కారణాలు తేలాయి. రుణమాఫీ వర్తించని వారి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే ప్రకటించారు. దీనికి అనుగుణంగా యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. రుణమాఫీ కాలేదని ఫిర్యాదు చేసిన వారి ఇళ్లకు వ్యవసాయాధికారులు వెళతారు. ముందుగా వారి రుణఖాతాలు, ఆధార్‌కార్డులను తనిఖీ చేస్తారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. రుణాలున్న భార్యాభర్తలే గాక 18 ఏళ్లు దాటిన వారి కుటుంబ సభ్యుల ఫొటోలు తీసుకుంటారు. ఆ తర్వాత కుటుంబ యజమానితో ధ్రువీకరణపత్రం తీసుకుంటారు. అందులో యజమాని తన రుణఖాతా, బ్యాంకు బ్రాంచి వివరాలతోపాటు రుణమాఫీ కోసం కుటుంబ సభ్యుల వివరాలను ఇష్టపూర్వకంగా రాసి ఇస్తున్నట్లు పేర్కొంటూ సంతకంతోపాటు మొబైల్ నంబర్ రాయాలి. వీటిని ధ్రువీకరిస్తూ గ్రామ కార్యదర్శి సంతకం(అటెస్టేషన్) చేయాలని వ్యవసాయ శాఖ నిర్దేశించింది. రూ.2 లక్షలు దాటిన వారికి...: రూ.2 లక్షలపైన రుణాలు ఉన్న వారి నుంచి అదనపు మొత్తాల వసూలు కోసం వ్యవసాయశాఖ ఆదివారం బ్యాంకులకు లేఖ రాసింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని ఇప్పటి వరకు బ్యాంకులు రైతుల నుంచి అదనపు మొత్తాలను తీసుకోవడం లేదు. రైతులు కూడా సందిగ్ధంలో ఉండగా.. తాజాగా స్పష్టతనిచ్చింది. అయితే అదనపు మొత్తాలు చెల్లించిన వారికి ఎప్పుడు రుణమాఫీ చేసేది వెల్లడించలేదు. దశలవారీగా చేస్తామని మంత్రి తుమ్మల ఇప్పటికే పేర్కొన్న విషయం తెలిసిందే.

## టీ-టీడీపీ కమిటీలన్నీ రద్దు..

- మొదటి పేజి తరువాయి

పటిష్టం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే (ఆదివారం) హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో టీటీడీపీ నేతలతో బాబు భేటీ అయ్యారు. టీడీపీని బలోపేతం చేయడంతో పాటు పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడి ఎంపిక, సభ్యత్వ నమోదు, పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ తెలుగు దేశం నేతలతో చర్చించారు. ఈ భేటీలో చంద్రబాబు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న టీటీడీపీ కమిటీలన్నీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భేటీ అనంతరం బాబు మాట్లాడుతూ.. టీటీడీకి చెందిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే టీటీడీపీ అధ్యక్షుడి ఎంపికతో పాటు నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆన్ లైన్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని నేతలకు దిశానిర్ధేశం చేశారు. సభ్యత్వ నమోదుపై సీరియస్ గా ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించిన వారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. యువ రక్తానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించామని.. అది మీ అందరి అభిమానంతోనే అది సాధ్యమైందన్నారు.

40 ఏళ్లుగా తెలుగు వారు నన్ను ఆదరించారని.. వాళ్ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఎప్పటికీ వారి కోసం పని చేస్తోందని మాటిచ్చారు. 2047లో భారత్ స్వాతంత్రం సాధించి 100 ఏళ్ల అవుతోందని.. అప్పటి వరకు ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో ఉండాలని.. అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఇకపై తెలంగాణ మీద మరింత ఫోకస్ పెడతానని.. 15 రోజులకు ఒకసారి ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నిస్తానని.. అందరిని కలిసి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు.

## పార్టీ మారడం లేదనే పల్లాను టార్గెట్ చేశారు

- మొదటి పేజి తరువాయి

ధ్వజమెత్తారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిపై అక్రమంగా కేసులు పెట్టారని, ఆయనను ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి టార్గెట్ చేసినట్టుగా కనిపిస్తోందని అన్నారు. పార్టీ మారడంలేదని పల్లాను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని హరీశ్ రావు ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్రంలో ప్రజలు విష జ్వరాలతో అల్లాడుతుంటే, హైడ్రా పేరుతో హైడ్రామా సృష్టిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులపై రాజకీయ కక్ష చూపొద్దని హితవు పలికారు.

## రూ.175 కోట్లు కాజేశారు... హైదరాబాద్ లో భారీ సైబర్ చౌర్యం!

- మొదటి పేజి తరువాయి

కేవలం రెండు నెలల వ్యవధిలో ఈ ఖాతాల ద్వారా భారీ ఎత్తున లావాదేవీలు నిర్వహించారు. కాగా, సైబర్ నేరగాళ్లకు సహకరించిన అహ్మద్ షాహిబ్, బిన్ అహ్మద్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు యువకులు నకిలీ అకౌంట్ల ద్వారా దుబాయ్ కు నగదు బదిలీ చేసినట్టు గుర్తించారు.

క్రిప్టో కరెన్సీ రూపంలో, హవాలా మార్గాల్లో డబ్బును విదేశాలకు తరలించారు. కొంత నగదు డ్రా చేసి మరో అకౌంట్ లో డిపాజిట్ చేశారు. నిందితులు లావాదేవీలు నిర్వహించిన 6 ఖాతాలకు 600 కంపెనీలతో లింకులు ఉన్నట్టు విచారణలో తేలింది. దీనిపై సైబర్ క్రైమ్ విభాగం మరింత లోతుగా దర్యాప్తు చేస్తోంది.

## నాగార్జున తుమ్మిడి చెరువును ఆక్రమించారు

- మొదటి పేజి తరువాయి

ఆక్రమించారని ఆరోపించారు. ఎన్-కన్వెన్షన్ సెంటర్ ద్వారా రోజుకు రూ.1 లక్ష ఆదాయం వస్తుందని తెలిపారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి చెరువులో కాలేజీలు కట్టారని నారాయణ ఆరోపించారు. చాలామంది చెరువులు, నాలాలు కబ్జా చేసి ఇళ్లు కట్టుకున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ఆరంభ శూరత్వంలా మిగిలిపోకూడదని, ఎవరు కబ్జా చేసినా కూలగొట్టాలని నారాయణ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

వదిలేసి ఢిల్లీలో తిరుగుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో ఏం పని? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే రాష్ట్రంలోని ఆసుపత్రులను సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్రం నిధులు ఆగిపోతాయని వెల్లడించారు.

## మిస్ ఇండియా పోటీదారుల జాబితా చూశాను... దళితులు ఒక్కరూ లేరు

- మొదటి పేజి తరువాయి

లేరని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో నిర్వహించిన సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో 'కుల గణన' అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిస్ ఇండియా పోటీల్లో దళిత, గిరిజన, ఇతర వెనుకబడిన వర్గాల ప్రాతినిధ్యం లోపించిందని తెలిపారు. రిజర్వేషన్ల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతుంటారు కానీ, వారికి ఎప్పుడూ అవకాశం ఇవ్వరని విమర్శించారు. క్రికెట్, బాలీవుడ్ గురించి మాట్లాడతారు... ఇలాంటి అంశాలపై స్పందించరు... మీడియాలోని టాప్ యాంకర్లలోనూ దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారు లేరు అని వ్యాఖ్యానించారు. వివిధ సంస్థల్లో ఆయా కులాల ప్రాతినిధ్యం గురించిన డేటాను పరిశీలించాల్సి ఉందని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలను పిల్లవాడి మాటలుగా కొట్టిపారేశారు. తెలిసీ తెలియని మనస్తత్వం కలిగిన పిల్లవాడిగా రాహుల్ ను అభివర్ణించారు.

"అతడు (రాహుల్) మిస్ ఇండియా పోటీల్లో, క్రీడల్లో, బాలీవుడ్ లో రిజర్వేషన్లు కావాలంటున్నాడు. అతడంటే పిల్ల మనస్తత్వం కలిగినవాడు కాబట్టి మాట్లాడతాడు... కానీ, అతడ్ని సమర్థించే వాళ్లు కూడా అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. పిల్ల చేష్టలతో నవ్వించడం వినోదానికి బాగానే ఉంటుంది. కానీ మీ విభజన ఎత్తుగడల కోసం వెనుకబడిన వర్గాలతో తమాషా చేయకండి. ఇలాంటి పోకడలకు దూరంగా ఉంటే మంచిది" అని కిరణ్ రిజిజు హితవు పలికారు.

రాహుల్ గారూ... మీరు ఒక్క విషయం గమనించాలి... మిస్ ఇండియా పోటీదారులను ప్రభుత్వం ఎంపిక చేయదు, ఒలింపిక్స్ కోసం అథ్లెట్లను సెలెక్ట్ చేసేది ప్రభుత్వం కాదు, సినిమాల కోసం నటీనటులను ఎంపిక చేయడం ప్రభుత్వం పని కాదు అని వ్యాఖ్యానించారు.

# ప్రముఖ సామజిక సేవకులు యస్ డి నా సర్ పాషా కి ప్రతిష్ఠాత్మక సేవా రత్న జాతీయ అవార్డు.

- ప్రకటించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ.
- అవార్డును చీకటి సూర్యులకు అంకితమిచ్చిన నా సర్ పాషా




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25,**మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి సభ్యులు ప్రముఖ సామాజిక సేవకులు, కార్మిక నాయకులు యస్ డి నా సర్ పాషా కి బహుజన సాహిత్య అకాడమీ (బి.ఎస్.ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ నాయకత్వంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక "సేవా రత్న నేషనల్ అవార్డు" ప్రకటించారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నాచారం లో గల బి ఎస్ ఏ కార్యాలయంలో సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఇతర కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఆహ్వాన పత్రాన్ని నాసర్ పాషాకి ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్ సి ,ఎస్ టి, బీసీ మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్ళటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా నిజమకారుల కు సంఘ సేవకులకు రచయితల కు కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు ను అందజేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి లో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డును అందజేనోట్లు తెలిపారు సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ,తమిళనాడు, కేరళ, కర్ణాటక, మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు ఆరు వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి సేవా సమితి సభ్యులు గా అనాధ విద్యార్థులకు,చెవిటిమూగ విద్యార్థులకు, వృద్ధాశ్రమల కు,సింగరేణి ఉద్యోగుల సహకారం తో ఆయన చేస్తున్న సేవల వారధిగా మరియు ప్రత్యేకించి ఆదివాసీలకు,నిర్వాసిత, సమీప గ్రామాల ప్రజలు ఎదోర్కొనే ప్రధాన సమస్యల ఉపాధి అభివృద్ధి స్పందించే వ్యక్తిగా గుర్తించి ఈ అవార్డును సెలక్షన్ కమిటీ ప్రకటించిందని ఈ సందర్భంగా పాషా జమీలా బేగం దంపతులకు ఆయన ఎంపిక లేఖ తో పాటు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, అవార్డు ను ప్రకటించిన సందర్భంగా నా సర్ పాషా తమ అనుభూతిని వ్యక్తం చేస్తూ బి ఎస్ ఏ సెలక్షన్ కమిటీ కి కృతజ్ఞులు తెలిపారు.నన్ను ఎంతగానో ప్రోత్స హిస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఈ అవార్డు ను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు జ్యోతిబాపూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ ఏ విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు పసుల రమేష్, నల్లా జ్యోతి,బి శ్రీనివాస్ మరియు నా సర్ పాషా కుటుంభ సభ్యులు జమీలా బేగం,హేర్షద్ బాబు, ఎండి వాహేద్,నల్లా కోవేల తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల విలువ చేసే పది టన్నుల రేషన్ బియ్యం పట్టివేత డ్రైవర్ క్లీనర్ అరెస్ట్





**పలమనేర్, ఆగస్టు 25, సి కె న్యూస్.**చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పలమనేరు మండలం నాగమంగళం వద్ద ఆదివారం తెల్లవారుజామున పక్కా సమాచారంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు కాపు కాసి ఈచర్ వాహనంలో తరలిస్తున్న సుమారు 10 టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకుని పలమనేరు పోలీస్ స్టేషన్కు తరలించారు. పూతలపట్టు నియోజకవర్గం అరగొండ నుండి కర్ణాటక రాష్ట్రం బంగారు పేటకు తరలిస్తున్నట్లు సమాచారం.
సుమారు 3 లక్షల రూపాయలు విలువచేసే పది టన్నుల రేషన్ బియ్యంతో పాటు ఈచర్ వాహనాన్ని సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. డ్రైవర్ మరియు క్లీనర్లను అదుపులోకి తీసుకొని దీని వెనక ఎవరున్నారని విచారిస్తున్నామన్నారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

# ఈ నెల 29న మేజర్ ధ్యాన్ చాంద్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు క్రీడల పోటీలు

**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 25:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు,సుప్రసిద్ధ భారతీయ హాకీ మాంత్రికుడు మరియు హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకరైన మేజర్ ధ్యాన్ చాంద్ జన్మ దినము పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల కార్యాలయం,భువనగిరి ఆద్వర్యంలో తేది 29-08-2024 న ఉదయం 9.00 గంటలకు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నందు జాతీయ క్రీడ దినోత్సవము నిర్వహించడం జరుగుగుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.ధనంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.దీని సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేసినారు.కావున ఇట్టి పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన ప్రభుత్వ ఉద్యోగస్తులు తేది:27-08-2024 సాయంత్రం 05:00 గంటల లోపు తమ పేరును జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వాట్సప్ నెంబర్ 8309992451 కు పంపించి నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది.

# ఉద్యోగాల పేరిట సైబర్ మోసం.

- 2 లక్షలు పొగుట్టుకున్న నిరుద్యోగ యువకుడు.
- ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో సైబర్ మోసం.




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్** .ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని గణేష్ పాడు గ్రామంలో ఉద్యోగుల పేరిట సైబర్ మోసం జరిగింది .
నిరుద్యోగి నుంచి 2 లక్షల రూపాయలు కొల్లగొట్టిన సంఘటన చోటు చేసుకున్నది టెలిగ్రామ్ యాప్ లో కీర్తి అనే ఐడితో పరిచయమై ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్తూ నమ్మించి మోసం చేసి ఆ నిరుద్యోగి యువకుడు నుంచి రెండు లక్షల రూపాయలు కాజేసి ఎంతటికీ రిప్లై ఇవ్వకపోతే తీరా చూస్తే ఉద్యోగం కాదు కదా ఊరు పేరు లేకుండా మాయమైపోయింది చివరికి ఏం చేయాలో తెలీక సైబర్ పోలీసు వారికి ఆశ్రయించి కేసును నమోదు చేసి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎల్ వి ఆర్ హాస్పిటల్స్ సందర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్ట.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**వనమా వాసు తనయుడు డాక్టర్ లక్ష్మణ సాయి చే పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఎల్ వి ఆర్ హాస్పిటల్ ను ఆదివారం రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు సందర్శించి యాజమాన్యం కు , డాక్టర్స్ కు , హాస్పిటల్ సిబ్బంది కీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినరు.
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# కొండాలమ్మ తల్లికి బోనం సమర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అనిత దంపతులు







**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 25:**యాదాద్రి భువనగిరి జిల్లా మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ పురస్కరించుకుని కొండాలమ్మ తల్లి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు బోనం సమర్పించారు..మాసాయిపేట గ్రామంలో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని, కొండాలమ్మ తల్లికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన బండ్ల బోనం కార్యక్రమాన్ని ట్రాక్టర్ నడుపుతూ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆలేరు పాఠశాలను సందర్శించిన ఎన్ సి సి పదవ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్,కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై....






**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 25:**ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం వరంగల్ పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై సందర్శించారు.ఈ సందర్భంగా కంబైన్డ్ వార్షిక శిబిరంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎన్ సి సి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు.ఉపాధ్యాయుల ఉద్దేశించి కల్నల్ సెంథిల్ రామదురై మాట్లాడుతూ...ఆలేరు పాఠశాలలో ఎన్సిసి చాలా పేరుపొందిందని, దీనికి ఎన్సిసి అధికారితో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని అన్నారు.ఆలేరు ఎన్సిసి విద్యార్థులకు బెటాలియన్ లో మంచి పేరు ఉందని,దానికి కృషి చేస్తున్నది ఎన్సిసి అధికారి మరియు పాఠశాల ఉపాధ్యాయ వర్గమే అని తెలిపారు.రాబోయే కాలంలో కూడా ఈ సహకార భావనతో విద్యార్థులను ఎన్సీసీలో చేరేలా ప్రోత్సహించాలని,తద్వారా పరోక్షంగా దేశ రక్షణలో పాలుపంచుకోవాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు.దేశవ్యాప్తంగా ఎన్సిసిలో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని,వారికి ఎన్సీసీ ద్వారా పై చదువులతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కూడా అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఎన్ సి సి అంటే కేవలం డ్రిల్ మాత్రమే కాదని, అకడమిక్ వైపు కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎన్ సి సి విభాగాన్ని,పాఠశాల మైదానాన్ని, డిజిటల్ తరగతి గదులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్సీసీలో ఎనలేని సేవ చేస్తున్న అధికారి దూడల వెంకటేష్ ఈ సందర్భంగా అభినందించారు. ప్రతిసారి ఈ పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు ఐ ఐ ఐ టీ లో సీట్లు పొందడం సంతోషమని, అలాగే ఈసారి కూడా రాబోయే పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు పొంది ఐఐఐటి లో సీట్లు సాధించాలన్నారు. అనంతరం



పాఠశాల ఉపాధ్యాయులు కమాండింగ్ అధికారిని శాలువత్తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, నరేంద్రస్వామి, బి. సైదులు, పరమేశ్, జె. సైదులు, మేఘరాజు,సత్యనారాయణ, శంకర్ రెడ్డి, శ్రీధర్, హేమలత, సుజారాణి,రోహిణి,జ్ఞాన ప్రసూన, కవిత తదితరులు కాడేట్లు అఖిల,మానస,వినీల్, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గనుల సమీపంలో బెల్ట్ షాపులు బంద్ చేయించండి.

- ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25,**మణుగూరు గనుల సమీపంలో బెల్ట్ షాపులు కార్మికుల ను రా రమ్మని ఆకర్షిస్తున్నాయని తద్వారా ప్రమాదాలకు కారణ భూతం అవుతున్నాయని తక్షణమే బెల్ట్ షాపులు బంద్ చేయించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసినట్లు బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా మైన్స్ కు దగ్గర్లో వైన్స్ అనగా అనేక బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. మూడు ఫుల్లులు ఆరు హాఫూలుగా వర్ధిల్లుతున్నాయని అట్టి బెల్ట్ షాపులకు ఎలాంటి అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా తను అడిగిన జవాబుగా ఎక్సైజ్ విభాగం అధికారు లు రాతపూర్వకంగా తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా ఈ బెల్ట్ షాపులు గనులకు దగ్గరలో ఉండటం తో పలురు కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారు మరి కొంతమంది ప్రమాదాలకు కూడా గురికావడం లేదా కారణం అవుతున్నారు అందుకు ఇటీవల సంచలనం సృష్టించిన కూనవరం లో ఆటోను ఢీకొన్న ప్రమాదంలో పలువురు తీవ్ర గాయాలు కావటం మరియు రెండు రోజుల క్రితం కూనవరం గేటు వద్ద వోల్వో డ్రైవర్ ను కారు ఢీకొన్న సంఘటనలో సెక్యూరిటీ గార్డ్ మద్యం మొత్తం డ్రైవింగ్ చేయటం లాంటి సంఘటనలో దేహశుద్ధి , "మద్యం మత్తులో సింగరేణి కార్మికులు ప్రమాదాలు "కొంతమంది చేస్తున్న ఇలాంటి సంఘటనల మూలంగా సింగరేణి ఉద్యోగులందరికీ చెడ్డ పేరు వస్తున్నదని దయచేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మద్యానికి బానిసలైన కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రమాదాలకు కారణం అవుతున్న మల్లారం గేటు వద్ద నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు అనధికారికం గా నడుస్తున్న బెల్ట్ షాపులను బంద్ పెట్టే విధంగా ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు కర్నె బాబురావు తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు బాబురావు తెలిపారు.ఎస్ ఓ టు జి ఎం గారు కూడా సానుకూలంగా స్పందించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్థక సహాయం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్



**సీ కే న్యూస్. చేగుంట ఆగస్టు.26 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)**మెదక్ జిల్లా చేగుంట మండల్ చందాయి పేట్ గ్రామంలో ఇటీవల మరణించిన అచంపేట్ మహేష్ కుటుంబ న్ని పరామర్శించి వారి కుటుంబనికి 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందించిన సంద్రుగు శ్రీకాంత్, తాను మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, మండలం అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, గ్రామ అధ్యక్షుడు మొజామిల్,గ్రామ మాజీ సర్పంచ్ పబ్బ నగేష్ నాగరాణి గుప్తా, ఉపాధ్యక్షులు ధప్పు కుమార్, మైనారిటీ నాయకులు అక్బర్, యూసఫ్ ,అవుబోతు రవి, అచంపేట్ స్వామి, బసరాజు, అవుబోతు నాగరాజు, యాదగిరి, ధాత్రిక రవి . ఎరుకల రాజు. తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను
చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించినారు.

# లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా బోనాలు సమర్పణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 26.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పించిన గ్రామ ప్రజలు.
ముందుగా గ్రామంలోని ఆడపడుచులు అందరూ కలిసి ఐకమత్యంతో బోనాలు కోట మైసమ్మ చుట్టూ తిరిగి గ్రామంలోని బొడ్రాయి దగ్గరికి వెళ్లి అక్కడ బొడ్రాకి బోనాలు తొ చుట్టూ తిరిగి తరువాత కొందరు భక్తులు ముత్యాలమ్మ గుడికి మరియు మారెమ్మ అమ్మవారికి అక్కడికి వెళ్లి ప్రశాంతంగా బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయ కొట్టి కుంకుమార్చనతో మొక్కులు తీర్చుకొని వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గంధమల్ల దానయ్య గౌడ్ బొడిగె మైసయ్య గౌడ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ మరియు గ్రామ పెద్దలు బొడిగె నరసింహ బొడిగ ఆనందు గంధ మల్ల గోపాల్ గంధ మల్ల నరసింహ బొడిగలింగస్వామి గంధ మల్ల బ్రహ్మయ్య నీళ్ల పాండు గొలనుకొండ నరేష్ గంగాధరి రాజు పబ్బు బిక్షపతి పబ్బు నరసింహ బొడ్డు పెల్లి వెంకటేశం గంగాధరి భాషయ్య గంగాధరి ఆశయ బోడిగే రాజు బొడిగె రవి మరి గ్రామపంచాయతీ సిబ్బంది రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ,ఆగస్టు 25, ఆదివాసి గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న అధికారులకు, వివిధ శాఖల ఉద్యోగులకు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారులకు, సిబ్బందికి, గిరిజన గ్రామాలలో నివసిస్తున్న కుటుంబాలకు, శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.
శ్రీకృష్ణుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకను అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకుంటారని, హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం అని, శ్రీకృష్ణుడు జన్మ దినమును శ్రీకృష్ణ జన్మాష్టమి, గోకుల అష్టమి అని పిలుస్తారని, కృష్ణాష్టమి ప్రతి ఒక్కరు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్ళు ,అటుకులు, బెల్లం, కలిపిన వెన్న , పెరుగు, మీగడ స్వామికి నైవేద్యంగా పెడతారని అన్నారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారని, అందుకే ఆయనను ప్రజలంతా తమ దైవంగా కొలుస్తారని, ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే వారిని చిన్న కృష్ణుడితో పోలుస్తారని ,బాగా అల్లరి చేసే పిల్లలను చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు అని కొలుస్తారని, ఈ పండుగ ముఖ్యంగా చిన్నపిల్లల దేనని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో చిన్నపిల్లలను శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాధారణల తో తయారు చేసి ఊరంతా కలిసి సందడిగా ఉట్టి కొట్టి ఆనందంగా పండుగ జరుపుకుంటారని ఆయన తెలుపుతూ, మరి ఒకసారి అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ఆయన అన్నారు.

# చదువుతోపాటు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలి.

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25, జిల్లాలోని వివిధ క్రీడలలో పాల్గొంటున్న యువ క్రీడాకారుల ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మేజర్ ధ్యాన్చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పని సరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని పథకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పని సరిగా సాధన చేస్తూ ఉండాలని ,మీరు అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించ కూడదని అన్నారు. క్రీడలలో గెలుపు , ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, తప్పని సరిగా గెలవడానికి యువకులు ప్రయత్నించాలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్ లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్ లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పని సరిగా ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాలలో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు.
అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ క్రీడాకారులను గుర్తించి అథ్లెటిక్స్ లో 50 మంది, ఆర్చరీ లో 40 మంది క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడా కారులకు ఈనెల 29న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందించడం జరుగుతుందని, యువకుల లోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ ,హాకీ కోచ్ ఇమామ్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ జిల్లాలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25,
బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటూ దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి, ఐ టి డి ఏ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి కావలసిన వసతి సౌకర్యాలు కల్పించడానికి చొరవ చూపాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ శరత్ ఐటీడీఏ పీవో లకు ఆదేశించారు.
ఆదివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ డైరెక్టర్ సమజ్వాలతో కలిసి పి వి టి జి మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజన కుటుంబాల కు ప్రధాన మంత్రి జన్ జాతి, ఆదివాసి న్యాయ మహా అభియాన్(పీఎం జన్ధన్) పథకం కింద కల్పించవలసిన వసతి సౌకర్యాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని కొండరెడ్ల కుటుంబాల లోని ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, ఆయుష్మాన్ భవ కార్డు, పిఎం కిసాన్ క్రెడిట్ కార్డు, ఫారెస్ట్ పోడు భూములకు పట్టాలు అందించే కార్డు, రేషన్ కార్డులతోపాటు గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం ఉన్నది లేనిది సర్వే చేయాలని, ఆ గ్రామాలకు స్వచ్ఛమైన మంచినీరు, కరెంటు, సౌకర్యం అన్ని సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. వచ్చేనెల 10వ తేదీ వరకు కొండ రెడ్ల గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సంబంధించిన కార్డులు అందజేయాలని, కరెంటు సౌకర్యం, రోడ్డు సౌకర్యం మంచినీటి సౌకర్యం లేని గ్రామాల ను గుర్తించి వాటికి సంబంధించిన ప్రతి పాదనలు సిద్ధం చేసి త్వరితగతిన తనకు పంపించాలని అన్నారు. కొండ రెడ్ల గిరిజన గ్రామాలలో మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ,త్వరలో మల్టీపర్పస్ భవనం నిర్మించి ఆ భవనంలో అన్ని వసతులు సమకూరే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఆ గ్రామాలలో క్యాంపులు నిర్వహించినప్పుడే వారికి సంబంధించిన రేషన్ కార్డు, క్రెడిట్ కార్డు, ఆయుష్మాన్ భవ కార్డు, పోడు పట్టాలు, బ్యాంక్ ఎకౌంటు మరియు కిసాన్ క్రెడిట్ కార్డులు తప్పనిసరిగా అందజేయాలని అన్నారు.
అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ తమరి ఆదేశాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 8 పి వి టి జి గ్రామాలు రెడ్డిగూడెం, గోగులపూడి , తిరుమల కుంట, శుద్ధగోతుల గూడెం, నడిమిరెడ్డి గూడెం, బండారి గుంపు ,గాండ్ల గూడెం ,పూసుకుంట గ్రామాలలో దాదాపు 368 కుటుంబాలలో 1100 మంది కొండరెడ్ల గిరిజనులు నివసిస్తున్నారని ప్రతి గ్రామములో క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి తమరు సూచించిన అన్ని కార్డులు అప్పటికప్పుడే అందించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, అలాగే ప్రతి గ్రామంలో మల్టీపర్పస్ సెంటర్ నిర్మాణానికి భూ సర్వే చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరిత గతిన పంపిస్తామని, అలాగే తాగునీరు, కరెంటు, రోడ్డు సౌకర్యం అన్ని గ్రామాలలో ఉండే విధంగా చొరవ తీసుకుంటామని, లేని చోట వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తామని కమిషనర్ కు పి ఓ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొండ రెడ్ల అధికారి నరేష్, ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు, ఏపీఎం వెంకట్రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సమిత ,డిటి రామకృష్ణ ,డాక్టర్ చైతన్య ,జ్యోతి, రాములు, మరియు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి పై ప్రజల ప్రశంసలు.తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్



సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 26 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )తెలంగాణలో అక్రమ కట్టడాలు. డ్రగ్స్. గంజాయి నాణ్యత పరిమాణాలు పాటించని హెటల్స్ పై సీఎం రేవంత్ రెడ్డి ఉక్కు పాదం ప్రకటిస్తున్న తీరుపై తెలంగాణ ప్రజలు సర్వత్ర ప్రశంసాలు కురిపిస్తున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలిపారు. హైడ్రా ఉక్కు పాదం మోపి అక్రమ కట్టడాలను కూల్చివేయడం శుభ సూచకమన్నారు. డ్రగ్స్, గంజాయి, పరిశుభ్రత పాటించాలని బడా హెటల్స్ పై చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత మరింత రెట్టింపు అయిందని తెలిపారు. అక్రమ కట్టడాలు. డ్రగ్స్. గంజాయి. బడా హెటల్స్ పై చర్యలకు సైతం వెనుకాడడానికి సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు అండగా నిలవాలని బుడ్డ భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సరస్వతి యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ .శ్రీనివాస్ రెడ్డి




సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 26 రిపోటర్ ( కొండి శ్రీనివాస్)
మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల గ్రామం లో లక్ష్మణ్ సెట్ తన రైస్ మిల్ లో నిర్వహించిన సరస్వతి యజ్ఞ కార్యక్రమానికి పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టి ఇంచార్చ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం వేద పండితుల చేత ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, బోనాల కొండల్ రెడ్డి, పుల్లూరి రమేష్ సంతోష్ కుమార్ జుర్రు సంతోష్, మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ హాస్టల్ ల సమస్యల పరిష్కారం చూపెదెన్నడు -పి డి ఎస్ యు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 25,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో ఈరోజు మణుగూరు పట్టణంలోని వివిధ సంక్షేమ హాస్టల సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా పి డి ఎస్ యు కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ
ప్రభుత్వాలు మారిన విద్యారంగం పట్ల పాలకుల తీరు మారడం లేదని వివిధ సుదీర్ఘ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రాలకు వచ్చి విద్య నభ్యసిస్తున్న ఆదివాసీ, దళిత, బిసి, మైనారిటీ నిరుపేద విద్యార్థులు ఉండే హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారాయని వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని వసతి గృహాల్లో పర్మినెంట్ సిబ్బంది ఒక్కరు, ఇద్దరు ఉండే తాత్కాలిక సిబ్బంది ఎక్కువగా ఉండటం ఉన్న సిబ్బందికి కూడా జీతాలు చెల్లించకుండా ఉండడం, విద్యార్థులకు ఇప్పటివరకు కాస్మోటిక్స్ అందించ కపోవడం, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవటం, కొన్ని హాస్టల్స్ గదులు రిపేర్లు ఉండటం, మినరల్ వాటర్ ప్లాంట్ లు పనిచేయకపోవడం లాంటి అనేక సమస్యలు ఉన్నప్పటికీ అనేక ఆంక్షలు విధిస్తూ హాస్టల్ సమస్యల ను బయటకు రాకుండా చేస్తున్నారే తప్ప వాటి పరిష్కారం చూపడం లేదని హాస్టల్ నిర్వహణకు చెల్లించవలసిన చార్జీలు చెల్లించకుండా వార్డెన్సు ను కూడా పై అధికారులు ఇబ్బంది పెడుతున్నారని విద్యారంగం లో విద్యకు తక్కువ నిధులు కేటాయించి విద్యాలయాలను వసతి గృహాలను సమస్యలకు నిలయాలుగా ఈ ప్రభుత్వం నిలిపిందని తక్షణమే సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీల, సరోజిని, అరవింద్, జి.వినోద్. భాను ప్రసాద్. కార్తీక్. పూజిత పావని.తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనం ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 25,జూలూరుపాడు మండలంలో ఉన్నటువంటి ఐదు గ్రామాల లో ఉన్నటువంటి మాల సోదర సోదరీమణులందరూ కలిసి మాలలు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఇంటర్నేషనల్ కంపెనీ సఫారస్ అధ్యక్షులు శీలం. రాజేష్ , జెఎన్టిహెచ్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ మందారంజిత్ కుమార్, ఉద్యోగుల సంఘం గెజిటెడ్ అధ్యక్షుడు వెంకట్ ముత్యం, ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ మాలలు అందరూ ఐక్యంగా ఉండాలని ఎవరికి ఏమీ ఆపద వచ్చినా అందరూ కలిసికట్టుగా ఉండి కొట్లాడాలని ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధుల అవ్వాలని,వర్గీకరణను వెనక్కు తీసుకునే వరకు ప్రతి ఒక్కరు సైనికుల్లాగా కొట్లాడాలని ఇదే స్ఫూర్తిగా ప్రతి ఒక్క మండలంలో మాలలు ఆత్మీయ సమ్మేళనాలు తామంతట తామే ఏర్పాటు చేసుకొని, యుద్ధానికి ప్రతి ఒక్క మాల కుటుంబం సిద్ధమవ్వాల ని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమం లో జూలూరుపాడు, మండల,వివిధ గ్రామ నాయకులు బుడిబుడి ప్రతాప్ బడుగు వీరస్వామి విలన్ తిరుపతి ల కమలాకర్ పోతురాజు రామారావు రమేష్ బరగడ రమేష్ విలంగి సుందర్రావు కాష్మోళ్ల ప్రసాద్ పప్పులో జాన్ వెంకటేష్ కల్లోజి శివకుమార్ మొదలగున్నవారు.

# భగవద్గీత స్ఫూర్తి.. శ్రీకృష్ణుడే మార్గదర్శి





- ధర్మ రక్షణ లాంటిదే చెరువుల పరిరక్షణ
- జనహితం, భవిష్యత్ తరాల మేలు కోసం ఆక్రమణలపై యుద్ధం తప్పదు
- హైడ్రా విషయంలో ఒత్తిళ్ళను పట్టించుకోం.. ఎంతటివారినైనా వదలం
- ప్రభుత్వ అస్పత్రుల్లో భోజనానికీ హరే కృష్ణ సంస్థ సహకారం తీసుకుంటాం
- హరేకృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపన మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సి కే న్యూస్ :** జనహితం కోసం, భవిష్యత్ తరాల మేలు కోసం హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణను బృహత్తర బాధ్యతలా చేపట్టామని, ఇందులో రాజకీయ ఒత్తిళ్లకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. లేక్ సిటీగా వర్ధిల్లిన హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.

ప్రకృతి వనరులను కాపాడుకోకుంటే అనర్థాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకం కావొద్దంటే వర్తమానంలో కఠిన చర్యలు తప్పవన్నారు. భగవద్గీత స్ఫూర్తిగా శ్రీకృష్ణుడే మార్గదర్శిగా చెరువుల పరిరక్షణను
ధర్మ రక్షణగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

“శతాబ్దాల కిందటే హైదరాబాద్ ను చెరువుల నగరం(లేక్ సిటీ)గా నాటి పాలకులు అభివృద్ధి చేశారు. కోట్లాది మందికి దాహార్తిని తీర్చిన చెరువుల పరిధిలో ఇవాళ కొందరు వ్యక్తులు విలాసాల కోసం ఫామ్ హౌస్ లు కట్టి వ్యర్థజలాలను వదులుతున్నారు. వీటిని విస్మరిస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి కూడా వ్యర్థమే అవుతుంది. అందుకే చెరువుల పరిరక్షణకు పూనుకున్నాం.

కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో చెరువుల ఆక్రమణలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. ఇది రాజకీయ కక్షల కోసం కానేకాదు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ముందుకు పోతున్నాం. హైడ్రా విషయంలో ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా పట్టించుకోం. చెరువుల ఆక్రమణదారులు ఎంతటివారైనా భరతం పడతాం. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు.

కోకాపేటలో 430 అడుగుల ఎత్తుతో వైభవోపేతంగా నిర్మితం కానున్న హరే కృష్ణ హెరిటేజ్ టవర్ భవనానికి ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతశేష స్థాపన పూజలో ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పలువురు ప్రజాప్రతినిధులు, హరే కృష్ణ ఉద్యమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కాంక్రీట్ జంగల్ గా మారిన కోకాపేట ప్రాంతంలో హరే కృష్ణ హెరిటేజ్ భవనం ద్వారా యావత్ ప్రపంచానికి ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఇలాంటి మహోత్తమ కార్యక్రమంలో పాల్గొనడం జన్మ సుకృతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ తదితర ప్రభుత్వ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**సి కే న్యూస్ : ఆగస్టు 25, షాద్ నగర్ :-** అత్యంత మధుర గానాలతో కూచిపూడి నృత్యం అభిమానించే కళాకారులకు కనువిందు చేసింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ అబిడ్స్ తెలంగాణ సారస్వత పరిషత్ లో శ్రీ వైష్ణవి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా నంద నందనా గోపాల సంగీత నృత్య నిరాజనం నాట్యాచారులకు గురు సత్కారం లో భాగంగా ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి రంజు ప్రవీణ ప్రబోదయ డాన్స్ %డ% మ్యూజిక్ శిష్య బృందం చిన్నారి అక్షయ కూచిపూడి నృత్యం పలుకే బంగారమాయే ప్రదర్శన అభినయం, హావభావాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. అనంతరం ప్రదర్శించిన పలు కీర్తనలు సిద్ధి వినాయక, పుష్పాంజలి, రామ రామ, చే యశోద కూచిపూడి నృత్య కళాకారులను ఎంతగానో అలరించాయి. అనంతరం శ్రీ వైష్ణవి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కూచిపూడి నాట్య గురువు డాక్టర్ సజని వల్లభనేని చేతిలో మీదుగా నాట్య కళాకారిణి రంజు ప్రవీణను శాలువాతో సత్కరించి నృత్య కరీనులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

# షాద్ నగర్ పట్టణంలో నీ కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్ లో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి ముందస్తు వేడుకలు

**సి కే న్యూస్ :ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో కాకతీయ గ్రూప్ ఆఫీస్ లో శ్రీ కృష్ణాష్టమి ముందస్తువేడుకలు నిర్ణయించారు హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి అలాంటి కృష్ణాష్టమి మందస్తు వేడుకలను షాద్ నగర్ లో నీ కాకతీయ గ్రూప్ ఆప్ స్కూల్ కరస్పాండెంట్ వంశీ కృష్ణ మరియుప్రిన్సిపాల్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వంశీకృష్ణ శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం ఉట్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు వంశీ కృష్ణ మాట్లాడుతూ భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువయ్యాడు శ్రీ మహావిష్ణు అవతారంలో ఎనిమిదవ అవుతామే శ్రీకృష్ణ అవతారం అని అన్నారు శ్రీ మహా విష్ణు సృష్టిలోని జీవులకు బాధలు వచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించడం కోసం శ్రీ మహావిష్ణువు అవతారంలో శ్రీకృష్ణుడు అవతారం ఒక్కటి అన్నారు బాల బాలికలు శ్రీ కృష్ణుడు గోపికల వేషధారణలతో స్కూల్ అంతా పండుగ వాతావరణంతో సందడి చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు వేడుకలో



పాల్గొన్నవారు విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి పేకాటరాయుళ్ల అరెస్ట్

- 22300 నగదు సీజ్
- 15 మంది అరెస్ట్



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం లక్ష్మీపురం గ్రామంలో కొంతమంది పేకాట రాయళ్లు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయమైన సమాచారంతో ఈ రోజు సాయంత్రం 5గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించగా స్థానిక అడవిలో కొంతమంది గుమ్మిగుడి ఉండడంతో పోలీసులు అక్కడికి వెళ్ళగా పోలీసులను చూసి అక్కడ జనం పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారందరూ పేకాడుతున్నారని తేలింది.

వారిని విచారించిన ఎస్సై హరీష్ మీడియాకు వారి వివరాలు ఈ విధంగా తెలియజేశారు

1. గుండెబోయిన శరత్, గ్రామం లక్ష్మీపురం
2. సర్వర్ ఫెరోజ్ ఖాన్, గ్రామం. పేరూరు
3. బొల్లె రాంబాబు, గ్రామం పేరూరు
4. అట్టం కృష్ణమూర్తి, గ్రామం. ఆర్లగూడెం
5. లొడిగె సంతోష్, గ్రామం. లక్ష్మీపురం
6. లొడిగె వెంకటనర్సయ్య, గ్రామం. లక్ష్మీపురం
7. ముతెబోయిన సత్యం, గ్రామం. దర్మరం
8. తోలెం సూర్యనారాయణ, గ్రామం. పూసురు
9. బొల్లె అవతారం, గ్రామం. పేరూరు
10. గుండెబోయిన చంద్రయ్య, గ్రామం. ఆర్లగూడెం
11. గుండెబోయిన మోహనరావు, గ్రామం.లక్ష్మీపురం
12. మడప సాంబయ్య గ్రామం. లక్ష్మీపురం
13. బాగుతు మల్లయ్య, గ్రామం. చంద్రపట్ల
14. లోడిగె బగత్, గ్రామం.లక్ష్మీపురం
15. తెల్లం నర్సింహారావు, గ్రామం. లక్ష్మీపురం

తెల్లం నర్సింహారావు తప్పించుకున్నాడు అని తెలిపారు.

వారి దగ్గర 250 పేకాట కార్డ్స్, 22,300 నగదు దొరికినది వెంటనే వారిని పంచుల సమక్షంలో పంచనామా చేసి సీజ్ చేసి వాజేడు పిఎస్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో వాజేడు ఎస్సై హరీష్,సిఆర్పిఎఫ్ డిఎస్పి సతీష్ కుమార్, సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రిని దర్శించుకున్న సుంప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ ఆగస్టు 25 :**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి.ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్ట్ చైర్మన్. కమిషనర్ జస్టిస్ పినాకి చంద్ర ఘూష్ కుంటుంబ సమేతంగా స్వామివారిని దర్శిచుకుని ప్రత్యేక ప్రజలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారికి ఆలయ మ ర్యాదలతో స్వాగతం తెలిపి. దర్శనాంతరం వేద ఆశీర్వచనాలు అర్చకులు అందజేరగా, లడ్డు ప్రసాదం స్వామివారి చిత్ర పటా న్ని ఆలయ ఈవో భాస్కరరావు అందజేశారు.

## కొండలమ్మ తల్లికి బోనం సమర్పించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 25 సికె న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా మాసాయిపేట గ్రామంలో కొండలమ్మ తల్లికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్వా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంప తులు బోనం సమర్పించారు. మాసాయిపేట గ్రామంలో బోనాలు పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొని బెండ్ల బోనం కార్యక్రమాన్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో అశాస్త్రీయ భావనల్ని తొలగించాలి

**సి కే న్యూస్ :** సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావనల్ని తొలగించేందుకు, శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరావు, కోశాధికారి ఆర్.వరప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో టి.శివన్నారాయణ, వి.సునంద, ఆర్.శ్రీరాములు అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా 5వ మహాసభలో వారు మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్నారు. నేటి సమాజంలో అశాస్త్రీయ భావనలు పెరిగిపోతున్న నేపథ్యంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్
ద్వారా ప్రతి ఏటా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు పెట్రేగిన సమయంలో జెవివి కార్యకర్తలు ఆయా సందర్భాల్లో వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జెవివి జిల్లా కమిటీ విస్తృత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయువున్నారు. ఈ సభలో రాష్ట్ర బాధ్యులు అలవాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు తదితరులు మాట్లాడుతూ... రాబోయే కాలంలో జిల్లాలో చేపట్టబోయే కార్యకలాపాలపై జిల్లా కమిటీకి దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను ప్రతినిధులు ఆమోదించారు. మహాసభలో విద్యపై, పర్యావరణ పరిరక్షణపై తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. అనంతరం ప్రతినిధులు జిల్లా కమిటీని
ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.మోహన్, కె.రామారావు జెవివి 5వ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు, కోశాధికారిగా టి.శివన్నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ్యాధ్యక్షులుగా మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తాతా రాఘవయ్య, వి.సునంద, నారాయణ, కోమటి లింగమూర్తి, ఎస్వి రవ్నేష్, పి.రామకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా సిహెచ్ భాస్కర్రెడ్డి, కె.వెంకటేష్, డాన్‌బాస్కో, బి.ప్రవీణ్, రాజయ్య, వి.సుజాత ఎన్నికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్‌గా ఏ.నాగేంద్రం, విద్య సభ్ కమిటీకి ఇ.వెంకటేశ్వర్లు, ఆరోగ్య కమిటీకి డాక్టర్ సి.భారవి, సమత కమిటీకి కె.రాములమ్మ, కల్చరల్‌కు పి.సీతారామారావుకు, చెకుముకికి ఎల్‌వి రెడ్డి, మీడియా కమిటీకి నామా పురుషోత్తం, లీగల్‌కు ఎస్‌విఆర్ పురుషోత్తవురావు కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

# ‘అది ఎవరూ నమ్మకండి’.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హీరో నాగార్జున ట్వీట్



హైదరాబాద్ మాదాపూర్?లోని హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్?ను హైడ్రా అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. తుమ్మిడి కుంట పరిధిలో మూడున్నర ఎకరాల భూమి ఆక్రమించి నిర్మించారన్న ఫిర్యాదుల మేరకు హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్?ను నేలమట్టం చేశారు. ఈ క్రమంలో ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హీరో నాగార్జున మరోసారి స్పందించారు. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషలకు కీలక విజ్ఞప్తి చేశారు నాగ్. “ప్రియమైన అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ.. %చీ% -కన్వెన్షన్?కి సంబంధించి వస్తున్న వార్తల్లో వాస్తవాల కంటే, ఊహాగానాలు ఎక్కువ వినిపిస్తున్నాయి. కన్వెన్షన్ నిర్మించబడిన భూమి పట్టా డాక్యుమెంటెడ్ భూమి. ఒక్క సెంట్ భూమి కూడా ఆక్రమించింది కాదు. తుమ్మిడికుంట చెరువు ఆక్రమణకు గురి కాలేదని స్పెషల్ కోర్టు, ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్, 24-02-2014న ఒక ఆర్డర్ %వాతీ% 3943/2011 ద్వారా జడ్జిమెంట్ ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం, నిర్మాణం చట్టబద్ధతపై నిర్ణయాధికారం కోసం గౌరవ హైకోర్టుని ఆశ్రయించటం జరిగింది. న్యాయస్థానం తీర్పుకి నేను కట్టుబడి ఉంటాను. అప్పటి వరకు, ఊహాగానాలు, ఎలాంటి పుకార్లు, అవాస్తవాలు నమ్మవద్దని నేను మిమ్మల్ని సవినయంగా అభ్యర్థిస్తున్నాను” అని నాగార్జున విజ్ఞప్తి చేశారు.

కాగా, తుమ్మిడి కుంట చెరువు పరిసరాల్లో మొత్తం 10 ఎకరాల విస్తీరణంలో హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్?ను నిర్మించారు. ఈ ఎన్ కన్వెన్షన్ సెలబ్రెటీల పెళ్లిళ్లు, ఫంక్షన్లు, ఇతర సినిమా ఈవెంట్లకు కేరాఫ్ అడ్రస్.. ఇక్కడి వరకు బాగానే ఉన్న ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణంపై మొదటి నుండి వివాదస్పదమే. 26 ఎకరాల్లో ఉన్న తుమ్మిడి కుంటలో మూడున్నర ఎకరాలు ఆక్రమించి నాగార్జున ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మించారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై కోర్టులో కేసు సైతం నడుస్తోంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా.. ఎన్ కన్వెన్షన్ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి.. ఆగస్ట్ 24వ తేదీన ఎన్ కన్వెన్షన్?ను కూల్చివేసింది. హైడ్రా ఎన్ కన్వెన్షన్ ను నేల మట్టం చేయడాన్ని సవాల్ చేస్తూ హీరో నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. దీంతో కోర్టులో ఎలాంటి తీర్పు వస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కొత్త రైల్వే ట్రాక్ నిర్మాణం.. వాళ్ల ఇండ్లను ముంచెత్తింది



కొత్త రైల్వే లైను నిర్మాణం వారి ఇండ్లను ముంచెత్తింది. కొత్త రైల్వే లైను వస్తుందని సౌకర్యంగా ఉంటుందని ఆ ప్రాంతవాసులు మురిసిపోయారు. ఇంతలోనే ఇండ్లలో కి నీరు రావడంతో బెంబేలెత్తిపోయారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరి.. స్థానికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్న పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే..

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్ టెక్స్ ఏరియాలో మూడో రైల్వే లైన్ కోసం నిర్మాణ పనులు చేపట్టారు అధికారులు. 3వ ట్రాక్ నిర్మాణ పనుల్లో భాగంగా తవ్వకాలు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిలిచిన వరదనీరు కాల్ టెక్స్ ఏరియాలోని రైల్వే కార్టర్స్ , స్థానికంగా ఉన్న ఇళ్లలోకి చేరింది. దీంతో ప్రతి ఇంటిలో మోకాళ్లోతు నీళ్ళు నిలిచాయి. ఇండ్లలో ఉన్న సామాగ్రి అంతా తడిసి ముద్దయింది.

ఈ ఘటనతో స్థానికులు, రైల్వే క్వార్టర్స్ లో ఉన్నవారంతా షాక్ గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి తడవడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే తమ సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## చేతిలో కాఫీ కప్పు, సిగరెట్టుతో దర్శన్... జైల్లో నటుడికి రాజభోగాలు!

అభిమానిని హత్య చేసిన కేసులో దర్శన్ అరెస్ట్


రిమాండ్ విధించిన కోర్టు

పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉన్న దర్శన్, తదితరులు



తన అభిమాని రేణుకాస్వామిని హత్య చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కన్నడ స్టార్ హీరో దర్శన్ ప్రస్తుతం పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే, చేతిలో సిగరెట్టు, కాఫీ కప్పుతో దర్శన్ ఫొటో ఒకటి బయటికి వచ్చింది. జైల్లో దర్శన్ ఇతర రిమాండ్ ఖైదీలతో (వారిలో ఒకరు దర్శన్ మేనేజర్) సరదాగా గడుపుతున్న వైనం ఆ ఫొటోలో చూడొచ్చు. ఈ ఫొటో కాసేపట్లోనే వైరల్ అయింది. దాంతో, జైల్లో దర్శన్ కు రాజభోగాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. జైలు అధికారులు అతడికి విలాసవంతమైన సౌకర్యాలు కల్పిస్తున్నారన్న వాదనలు బయల్దేరాయి. నటి పవిత్ర గౌడతో దర్శన్ సహజీవనం చేస్తున్న నేపథ్యంలో... దర్శన్ కాపురంలో నిప్పులు పోయొద్దంటూ దర్శన్ అభిమాని రేణుకాస్వామి నటి పవిత్రగౌడకు మెసేజ్ పంపించాడు. పవిత్రగౌడకు అసభ్య సందేశాలు పంపాడంటూ రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి, అత్యంత పైశాచికంగా హత్య చేశారు. ఈ ఘటనలో దర్శన్, పవిత్రగౌడతో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు దర్శన్, పవిత్ర గౌడ, మరో 15 మందికి ఆగస్టు 28 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. కాగా, పరప్పన అగ్రహార జైల్లో దర్శన్ కు ప్రత్యేక బ్యారక్ ను కేటాయించినట్టు తెలుస్తోంది. అంతేకాదు, జైల్లో అతడు స్వేచ్ఛగా సంచరించే అవకాశం కల్పించినట్టు జైలు అధికారులపై ఆరోపణలు వచ్చాయి.

## హెజ్బొల్లా టార్గెట్ గా లెబనాన్ పై రాకెట్ల వర్షం కురిపించిన ఇజ్రాయెల్



లెబనాన్ పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. వంద ఫైటర్ జెట్లతో రాకెట్ల వర్షం కురిపించింది. లెబనాన్ లోని హెజ్బొల్లా రాకెట్ లాంఛర్ బారెల్స్ ను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. ప్రతీకారంగా ఇజ్రాయెల్ పైకి 320 క్షిపణులను ప్రయోగించినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. అయితే, ఈ క్షిపణులను తాము మధ్యలోనే కూల్చేశామని ఇజ్రాయెల్ వివరణ ఇచ్చింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. తమపై దాడి చేస్తే రెట్టింపు స్థాయిలో ప్రతిదాడి చేస్తామని హెచ్చరిస్తూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, హెజ్బొల్లా దాడుల నేపథ్యంలో దేశంలో 48 గంటల ఎమర్జెన్సీ ప్రకటించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్ ప్రకటించారు. మరోవైపు, కైరోలో బంధీల విడుదలకు సంబంధించి నిఘా సంస్థల ప్రతినిధులు మొసాద్, షిన్ బెట్ చీఫ్ లు చర్చలకు వెళ్లారు.

### ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారం..

తమ నేత ఫాద్ షుక్రు హత్యకు ప్రతీకారంగా తొలివిడత దాడిని మొదలుపెట్టినట్లు హెజ్బొల్లా ప్రకటించింది. ఇజ్రాయెల్ లోని 11 స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించినట్లు వివరించింది. కాగా, సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా విషయంలో హెజ్బొల్లాకు ఇరాన్ పూర్తి సహకారం అందిస్తున్నట్లు సమాచారం. సిరియా పాలకులు కూడా హెజ్బొల్లాకు అండగా ఉన్నట్లు అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. 2022 లో జరిగిన లెబనాన్ పార్లమెంట్ ఎన్నికల్లో హెజ్బొల్లా సంస్థ 13 సీట్లు గెలుచుకుంది. అయితే, హెజ్బొల్లాను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

# వరల్డ్ గిన్నిస్ రికార్డుకు ఎక్కిన పేక మేడ పేకాలతో 7 మీటర్ల ఎత్తైన టవర్



గాల్లో పేక మేడలు కట్టలేము.. కానీ, భూమి పైన కట్టగలము కదా.. అమెరికన్ ఆర్కిటెక్ట్ మరియు ప్రఖ్యాత కార్డ్-స్టాకింగ్ ఆర్టిస్ట్ బ్రయాన్ బెర్గ్ ప్లేయింగ్ కార్డ్స్(పేకలు)తో ఎత్తైన ఇల్లు నిర్మించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పారు. బెర్గ్ కేవలం 8 గంటల్లోనే పేకాలతో 54 లెవల్ల ఇంటిని నిర్మించాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక హ్యాండిల్ బెర్గ్ రికార్డ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. గమ్ లేదా మెటల్ లేకుండా అతను ఈ బిల్డింగ్ నిర్మించాడు. ఈ ఫీట్ చేయడానికి అతను గాలి ప్రభావం లేని చోటును ఎంచుకున్నాడు. 8గంటల్లో బెర్గ్ స్నాక్స్, వాటర్ తీసుకోవడానికి కొంత సమయాన్ని తీసుకున్నాడు.. దాదాపు 8 గంటల్లో దాదాపు 6, 7 గంటలు నాన్ స్టాప్ ఇంటి నిర్మాణానికే కష్టపడ్డాడు. ఇతను 7.86 మీటర్లు (25 అడుగుల 9 అంగుళాల) ఎత్తైన పేక మేడను కట్టి గిన్నిస్ రికార్డ్ లోకి ఎక్కాడు.

బెర్గ్ గతంలో 10.39 మీటర్ల ఎత్తు, 2.88 మీటర్ల ఎత్తు, 3.54 మీటర్ల ఎత్తున్న నిర్మాణాలు కూడా చేశాడు. అంతేకాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్లేయింగ్ కార్డ్ నిర్మాణాన్ని కూడా సృష్టించాడు. అయితే ఈ రికార్డును 2023లో భారతదేశానికి చెందిన అర్నవ్ డాగా 12.21 మీటర్ల ఎత్తైన ఇంటిని నిర్మించి బద్దలు కొట్టాడు.

# ల్యాప్‌టాప్ ఆర్డర్ ఇచ్చిన కస్టమర్‌ను ఆశ్చర్యపరిచిన ఫ్లిప్‌కార్ట్

కేవలం 13 నిమిషాల్లోనే ప్రొడక్ట్ డెలివరీ చేసిన ఈ-కామర్స్ దిగ్గజం

బెంగళూరు కస్టమర్‌కు ఆశ్చర్యపోయే అనుభూతి

ప్రత్యర్థి కంపెనీలకు పోటీగా త్వరగా డెలివరీలు అందించేందుకు

ఇటీవలే ‘ఫ్లిప్‌కార్ట్ మినిట్స్’ ప్రారంభం



ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ ఇచ్చిన ఓ కస్టమర్‌ను ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఆశ్చర్యపరిచింది. మెరుపు వేగంతో ల్యాప్ టాప్ అందించి అబ్బురపరిచింది. ఆర్డర్ చేసిన 13 నిమిషాల్లోనే డెలివరీని అందించింది. బెంగళూరు నగరానికి చెందిన ఓ కస్టమర్‌కు రికార్డు కనిష్ఠ సమయంలో ఈ ఉత్పత్తిని అందించింది. వీలైనంత త్వరగా ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ఇటీవల ఫ్లిప్‌కార్ట్ ప్రారంభించిన ‘ఫ్లిప్‌కార్ట్ మినిట్స్’ ద్వారా ఈ స్పీడ్ డెలివరీ సాధ్యమైంది.

ఆర్డర్ ఇచ్చిన 13 నిమిషాల్లోనే డెలివరీని అందుకున్న వినియోగదారుడు సన్నీ గుప్తా ‘ఎక్స్’ వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నాడు. “ఇప్పుడే ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌పై ల్యాప్‌టాప్ ఆర్డర్ చేశాను. 7 నిమిషాల్లో డెలివరీ కోసం ఆర్డర్ చేశాను. అయితే ట్రాకింగ్ పేజీలో డెలివరీ కొద్దిగా ఆలస్యం అవుతుందని చూపించింది. డెలివరీకి 12 నిమిషాల సమయం పడుతుందని అప్‌డేట్ ఇచ్చింది. చెల్లింపు సమయం నుంచి దానిని స్వీకరించడానికి సరిగ్గా 13 నిమిషాల సమయం పట్టింది” అని గుప్తా పేర్కొన్నాడు. ఈ మేరకు ఆగస్టు 22న అతడు పెట్టిన ఎక్స్ పోస్టు వైరల్‌గా మారింది.“ఏసర్ ప్రిడేటర్ ల్యాప్‌టాప్ కోసం ఆన్‌లైన్ లో ఆర్డర్ చేశాను. సాధారణంగా దీని రేటు రూ.95,000 నుంచి రూ.2.5 లక్షల మధ్య ఉంటుంది. కొన్ని నెలలుగా ల్యాప్‌టాప్ కొనాలని చూస్తున్నాను. ఇవాళ నేను నా షార్ట్‌లిస్ట్‌ను పరిశీలిస్తుండగా 15 నిమిషాల్లో ల్యాప్‌టాప్ పొందే అవకాశం కనిపించింది” అని గుప్తా వివరించాడు. కాగా గుప్తా ట్వీట్ కు భారీ స్పందన వస్తోంది. ఇది కొత్త భారతదేశం అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 7 నిమిషాల్లోనే ల్యాప్‌టాప్ డెలివరీ అవ్వాలని ఎవరూ కోరుకోరు... కానీ భారతీయ ఈ-కామర్స్ రంగం వృద్ధి చెందుతుండడం సంతోషం కలిగిస్తోందని వ్యాఖ్యానించాడు.

కాగా బెంగళూరు నగరంలో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి ఈ-కామర్స్ సంస్థలు ఇప్పటికే వేగంగా డెలివరీలు చేస్తున్నాయి. దీంతో ప్రత్యర్థులతో పోటీ పడేందుకు ఫ్లిప్‌కార్ట్ ఇటీవలే కొన్ని బెంగళూరు పరిసరాల్లో ‘ఫ్లిప్‌కార్ట్ మినిట్స్’ సర్వీసును ప్రారంభించింది.

## లారీ బీభత్సం..తల్లీకూతురు మృతి.. తండ్రీబిడ్డకు తీవ్రగాయాలు




రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. అదుపుతప్పిన లారీ బీభత్సం సృష్టించింది. ఒక ఆటోను రెండు బైకులను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లీకూతురు అక్కడికక్కడే మృతిచెందగా.. తండ్రీ, మరో కూతురు తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు.రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం (ఆగస్టు 25,2024) ఈ ప్రమాదం జరిగింది. షాద్ నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ.. అదుపుతప్పి రెండు బైకులను, ఒక ఆటోను ఢీకొట్టింది.దీంతో బైకుపై వెళ్తున్న తల్లీకూతురు స్పాట్ లోనే చనిపోయారు. అదే బైక్ పై వెళ్తున్న తండ్రీ, మరో కూతురు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇదే లారీ కొత్తూరు వద్ద మరో బైకును ఢీకొట్టగా బైకుపై వెళ్తున్న వారికి గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నందునే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.

## జమ్మూ కాశ్మీర్‌లో ఈ అసెంబ్లీ ఎన్నికలు చాలా కీలకం.. ఎందుకంటే?




జమ్మూ కాశ్మీర్ స్పెషల్ స్టేటస్(ఆర్టికల్ 370) రద్దు చేసిన తర్వాత అక్కడ ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటి సారి. అందుకే ఈ ఎన్నికలు ఇండియా, పాక్ బార్డర్ అయిన %జీడఖ% లో చాలా కీలకం. దేశ భద్రత దృష్ట్యా ఆ ప్రాంతం చాలా సున్నితమైంది. గత రెండుమూడు నెలలుగా తరుచూ అక్కడ ఉగ్రదాడులు జరుతున్నాయి. ఇదే సమయంలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ ను ఆదివారం ప్రకటించింది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో %ూూూ% అభ్యర్థులను ఖరారు చేసింది. పుల్వామా, రాజ్‌పురా, దేవ్‌సర్, డోరు, దొడ, దొడ వెస్ట్, బనీహాల్ స్థానాల్లో బరిలో దిగుతున్న నాయకులు పేర్లను ఆప్ ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా, అక్టోబర్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

మెహబూబా ముఫ్తీ నేతృత్వంలో ఉన్న %ూణూ,-దీజీూ% సంకీర్ణ ప్రభుత్వం నుంచి బిజెపి తప్పుకుంది. దీంతో 2018 జూన్ లో జమ్ముకాశ్మీర్ లో అసెంబ్లీ రద్దు చేసి గవర్నర్ పాలన విధించారు అప్పటి ఆ రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్. 2019 ఆగస్ట్ 5న ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను వర్తింపజేసే ఆర్టికల్ 370ని రద్దు చేసింది ఇండియన్ గవర్నమెంట్. తర్వాత కేంద్ర ప్రభుత్వం జమ్మూకాశ్మీర్ ను జమ్మూ, లద్దాక్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించించి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# డీ లిమిటేషన్ టెన్షన్

దేశంలో చివరిసారిగా 1971వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం 1977వ సంవత్సరం నాటికి 543 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1976వ సంవత్సరంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 2021 జనగణన వరకు లోక్‌సభ స్థానాలను పెంచకుండా చట్టంచేశారు. అందుకు ప్రధాన కారణం దేశంలో జనాభా నియంత్రణను అమలు చేస్తున్న రాష్ట్రాలు నష్టపోకూడదని, జనాభా నియంత్రణను అన్ని రాష్ట్రాలు పాటించాలన్న ఉద్దేశంతో అనాడు ఇందిరా గాంధీ సర్కార్ చట్టం చేశారు. కానీ అప్పుడు ఏ కారణం చేతైతే జనాభా నియంత్రణను పాటిస్తున్న రాష్ట్రాలు నష్టపోవొద్దన్న భావనతో చట్టం తీసుకురాగా, ఇప్పుడు అదే చట్టం జనాభా నియంత్రణను పకడ్బందీగా అమలు చేసి విజయం సాధించిన రాష్ట్రాల పాలిట శాపం కానుందని జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన చేసే విధానాన్ని చూస్తే అర్థమవుతుంది. 2002 సం.లో అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలోని ఎన్‌డిఎ 84వ రాజ్యాంగ సవరణ చేసి 2026 తరువాత జరిగే తొలి జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య పెంచాలని నిర్దేశించింది. పునర్విభజన ద్వారా అనుసరించే విధానాల వల్ల కేంద్రం సూచనల మేరకు కుటుంబ నియంత్రణ ద్వారా జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేసిన దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం వాటిల్లనుంది. జనాభా తక్కువగా ఉండడం మూలాన లోక్‌సభలో ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యానికి భారీగా కోతపడనుంది. ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల జనాభా తక్కువ. లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజనకు అనుసరించే ఈ జనాభా లెక్కల ప్రామాణికంతో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ఉన్న 543 మొత్తం స్థానాల్లో 23.74 శాతం అంటే 129 స్థానాల ప్రాతినిధ్యం ఉండగా, కేంద్రం అనుసరించే పునర్విభజన వల్ల ఆ రాష్ట్రాల ప్రాతినిధ్యం 6.26 శాతం తగ్గిపోయి 129 స్థానాల నుండి 103 స్థానాలకు పడిపోనుంది. కానీ ఇబ్బడిముబ్బడిగా జనాభాను పెరుగుదలలో పెద్దన్న పాత్ర పోషించిన ఉత్తరాది రాష్ట్రాలకే వరంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విధానాలు ఉండడం గమనార్హం. అంటే 2026లో పునర్విభజన విధానాల ద్వారా జనాభా నియంత్రణలో దక్షిణ రాష్ట్రాల సాఫల్యత వాటి రాజకీయ ప్రాతినిధ్యానికే ఎసరు పెడుతుంది. లోక్‌సభలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ఒకేసారి పరిశీలిస్తే.. ప్రస్తుత సీట్లు 543 లో ఉత్తరాది రాష్ట్రాలైన యుపి 80 సీట్లు, మహారాష్ట్ర 48, పశ్చిమ బెంగాల్ 42, బీహార్ 40, మధ్యప్రదేశ్ 29 సీట్లను కలిగి ఉండగా, దక్షిణాది రాష్ట్రాలు ఎపి, తెలంగాణ 42 సీట్లు, కర్ణాటక 28 సీట్లు, కేరళ 20 సీట్లు, తమిళనాడు 39 సీట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. పునర్విభజన కోసం రెండు ప్రతిపాదనలను ఆలోచిస్తున్న కేంద్రం మొదటగా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలను 848కి పెంచి దేశ జనాభాతో భాగించగా వచ్చేది దేశ పార్లమెంట్ స్థానం సగటు జనాభా, ఈ సగటు పార్లమెంటు జనాభా సంఖ్యతో రాష్ట్ర జనాభాను భాగిస్తే ఆ రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాల సంఖ్య వస్తుంది. ఈ విధంగా చూస్తే మన దక్షిణాది రాష్ట్రాల స్థానం పార్లమెంటులో స్థానాలు 130 నుండి 165కు కొద్ది మేర పెరిగిన నిష్పత్తి ప్రకారం చూస్తే దారుణంగా 23 శాతం నుండి 19 శాతానికి పడిపోనుంది.. ఇక రెండో ప్రతిపాదన ఏంటంటే.. లోక్‌సభ స్థానాలను ప్రస్తుతం ఉన్న 545కే పరిమితం చేసి చేపట్టబోయే జనాభా లెక్కల ప్రకారం పునర్విభజించటం. ఇలా చేసినా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే. ఈ విధానంలో దేశ జనాభాను 545తో భాగిస్తారు. అప్పుడు జనాభా అధికంగా పెరిగిన రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు కూడా పెరుగుతాయి. జనాభా తక్కువ ఉన్న రాష్ట్రాల్లో తగ్గిపోతాయి. ఈ లెక్కన తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 14కు పడిపోతాయి. అంటే మూడు స్థానాలు ఎగిరిపోతాయి. రెండింటిలో ఏ విధానంలో నియోజక వర్గాలను పునర్విభజించినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తమ ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలే.. అంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల మాట ఏ మేరకు చెల్లుబాటు అవుతుందో అర్థం చేసుకోచ్చు. దక్షిణాది రాష్ట్రాల మాదిరిగా కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాలు లోక్‌సభ లో తమ సీట్ల సంఖ్యను ఇప్పటికన్నా ఎక్కువగా పెంచుకొనున్నాయి. ఈ లెక్కన చూస్తే పరిపాలన, అభివృద్ధి, జనాభా నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించిన దక్షిణాది రాష్ట్రాలకు శిక్షగా లోక్‌సభ ప్రాతినిధ్యానికి, రాజకీయ ప్రాధాన్యానికీ కోతపడబోతుందన్నమాట. దాని వల్ల హక్కుగా రావాల్సిన నిధుల కోసం డిమాండ్ చేసే సత్తా, అనుకూలమైన విధానాల రూపకల్పన చేసేలా కేంద్రంపై ఒత్తిడి చేయగల శక్తి దక్షిణాది రాష్ట్రాలకు తగ్గుతుంది. పర్యవసానంగా ఉత్తర ? దక్షిణ విభేదాలు, ప్రాంతీయ ఉద్రిక్తతలకు పెచ్చరిల్లే ప్రమాదం కూడా లేకపోలేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలు అప్రమత్తమై దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అసమానతలు లేకుండా లోక్‌సభ స్థానాలను పునర్విభజన చేసే విధంగా ఇతర రాష్ట్రాల రాజకీయ పార్టీలతో స్థూలమైన ఏకాభిప్రాయాన్ని సాధించి తమ రాజకీయ ప్రాధాన్యతను కాపాడుకోవాలి

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# మోక్షజ్ఞ కోసం జాన్వీ కపూర్ ని ట్రై చేస్తున్నారా?




నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీకి రంగం సిద్దమవుతోన్న సంగతి తెలిసిందే. %-%జైహనుమాన్%-% తో పాన్ ఇండియాలో సంచలనం సృష్టించిన ప్రశాంత్ వర్మకి...మోక్ష బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే విషయాన్ని ప్రశాంత్ వర్మ రివీల్ చేసాడు. నందమూరి ఫ్యామిలీ నుంచి సెప్టెంబర్ మొదటి వారంలో విషయం అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. మోక్షజ్ఞ ఇప్పటికే యాక్లింగ్ లో శిక్షణ పూర్తి చేసాడు.

లుక్ లో సైతం మార్పులు తీసుకొస్తున్నాడు. ఇప్పటికే మోక్షజ్ఞ ఎంట్రీ ఆలస్యమైన నేపథ్యంలో బాలయ్య ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మొదలుపెట్టాలని చూస్తున్నారు. ఏపీలో అధికారంలో ఉన్నది టీడీపీ ప్రభుత్వం కావడంతో ఇదే సరైన సమయంగానూ పార్టీ కేడర్ కూడా భావిస్తోంది. అయితే ఇందులో మోక్షజ్ఞకు జోడీ కోసం హీరోయిన్ కోసం జల్లెపడుతున్నారు. నందమూరి వారసుడి సరసన హీరోయిన్ అంటే? ఓ బ్రాండ్ ఉండాలి.

ఓ రేంజ్ ఉండాలి. అలాంటి నాయిక కోసమే బాలయ్య వెతుకుతున్నారు. హీరోయిన్ ఛాన్స్ మాత్రం బాలయ్యే తీసుకున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి బాలయ్య ఇప్పటికే కొంత మంది భామల ఫోటోలు కూడా పరిశీలించారుట. వాటిలో ఏవీ బాలయ్యకు నచ్చకపోవడంతో శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ అయితే ఎలా ఉంటుందని తట్టిందట. వెంటనే దర్శకుడిని పిలిచి జాన్వీ పేరు సూచించారుట.

దీంతో ప్రశాంత్ వర్మ అండ్ కోసం జాన్వీ కపూర్ కోసం ట్రై చేస్తున్నట్లు సమాచారం. సెట్ అయితే కాంబినేషన్ బాగుంటుంది. మోక్షజ్ఞ వయసు రీత్యా కూడా సెట్ అవుతుంది. మోక్షజ్ఞ ఏజ్ 29 కాగా, జాన్వీకి 27 సంవత్సరాలు. మరి జాన్వీ ఒప్పుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. జాన్వీ ఇప్పటికే ఎన్టీఆర్, రామ్ చరణ్ అంటూ సీనియర్ స్టార్ హీరోలతో పని చేస్తోంది. మోక్షజ్ఞ కి ఇదే లాంచింగ్ మూవీ కాబట్టి అంగీకరిస్తుందా? లేదా? అన్నది చూడాలి.



శ్రీలీల అద్భుతమైన పోజులు



చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు

# స్టార్ ఛాన్సుల కోసం సంయుక్త మాస్టర్ ప్లాన్..!

ఈ ఇయర్ సార్ విరూపాక్ష సినిమాలతో సూపర్ హిట్ అందుకున్న మలయాళ భామ సంయుక్త ఆల్రెడీ అంతకుముందు చేసిన రెండు సినిమాలతో కూడా అదే రిజల్ట్ అందుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో సూపర్ హిట్ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకున్న ఈ అమ్మడు కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది.

ప్రస్తుతం కళ్యాణ్ రామ్ డెవిల్ లో అమ్మడు నటిస్తుంది. ఆ సినిమాతో పాటుగా బ్రో సినిమాలో కూడా కనిపిస్తుందని టాక్. తనకు పడిన హిట్లు ఆమెకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఏర్పడేలా చేసినా స్టార్ ఛాన్స్ లు అందుకోవడంలో మాత్రం వెనకబడింది సంయుక్త.

అదేంటి మొదటి సినిమానే పవర్ స్టార్ ఛాన్స్ అందుకుంది కదా అనుకోవచ్చు. ఆ సినిమాలో సంయుక్త రానా భార్యగా నటించింది. భీమ్లా నాయక్ సినిమా స్టార్ సినిమానే అయినా సంయుక్త ఖాతాలోకి రాదు. ఇక మిగిలిన సినిమాల్లో తమిళ స్టార్ హీరో ధనుష్ తో చేసినా ఆ క్రేజ్ కోలీవుడ్ లో వర్క్ అవుట్ అవుతుంది కానీ తెలుగులో కాదు.

తెలుగు స్టార్స్ తో నటించాలని బలంగా ఫిక్స్ అయిన సంయుక్త ఇక మీదట గ్లామర్ రోల్స్ అయినా ఓకే అనేస్తుందని తెలుస్తుంది.

స్టార్ సినిమాల్లో హీరోయిన్స్ కొన్నిసార్లు సాంగ్స్ కే పరిమితం అవ్వాల్సి వస్తుంది. అలా అయినా కూడా తనకు ఓకే అనేస్తుంది అమ్మడు. అయితే సంయుక్త పర్ఫార్మెన్స్ గురించి తెలిసిన దర్శక నిర్మాతలు స్టార్ సినిమా అయినా కూడా ఆమెకు మంచి పాత్ర ఉండేలా చూస్తున్నారు. సంయుక్త మాత్రం స్టార్ ఛాన్స్ ల కోసం తనని తాను మార్చుకునేందుకు కూడా రెడీ అనేస్తుంది. డెవిల్ హిట్ పడితే మాత్రం కచ్చితంగా సంయుక్త కి స్టార్ హీరోల అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

ప్రస్తుతం తను చేస్తున్న సినిమాలన్నీ హిట్ అవుతుండటంతో టాలీవుడ్ లక్కీ హీరోయిన్ గా క్రేజ్ తెచ్చుకుంది సంయుక్త మీనన్. ఈ క్రమంలోనే స్టార్ సినిమాల్లో కూడా భాగం అయితే స్టార్ రేంజ్ కి వెళ్లే



ఛాన్స్ ఉంటుంది. రీసెంట్ గా వచ్చిన శ్రీ లీల వరుస స్టార్ సినిమాలు చేస్తుండటం తో సంయుక్త కూడా వారిని టార్గెట్ చేస్తుంది. తెలుగులోనే కాదు తమిళ్ లో కూడా సంయుక్త వరుస అవకాశాలు అందుకుంటుంది. అయితే తన మాతృ భాష మలయాళంలో మాత్రం అమ్మడికి ఛాన్స్ లు వస్తున్నా టాలీవుడ్ మీదే అమ్మడు ఎక్కువ ఫోకస్ చేసినట్టు తెలుస్తుంది.